జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.


ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

రంగారెడ్డి బుధవారం 9 జూలై 2025 సంపుటి : 15 సంచిక : 263 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## డ్రీమ్‌లైనర్లు భద్రమే..

- 1000కి పైగా విమానాలున్నాయ్:
- ఆ ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది
- అధికారిక దర్యాప్తు నివేదిక కోసం వేచిచూస్తున్నాం
- ప్రమాద ఘటనపై ఎయిరిండియా

## ఏపీ సుభిక్షం కావాలన్నదే తమ ధ్యేయం



- బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం ఉండదు
- జులై మాసం తొలి వారంలోనే శ్రీశైలం ప్రాజెక్ట్ నీటితో నిండి పోవడం శుభపరిణామం
- రిజర్వాయర్లు.. ఆధునిక దేవాలయాల వంటివి
- నీళ్లు ఇస్తే రైతులు బంగారం పండిస్తారు
- సాగు బాగుండాలంటే నీళ్లు ఉండాలి
- సంపద సృష్టిస్తాం.. అభివృద్ధి చేస్తాం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

శ్రీశైలం

రాయలసీమను రతనాల సీమ చేయాలన్నదే తమ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఏపీ సుభిక్షం కావాలన్నదే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. జులై మాసం తొలి వారంలోనే శ్రీశైలం ప్రాజెక్ట్ నీటితో నిండి పోవడం శుభపరిణామమని తెలిపారు. ప్రస్తుతం శ్రీశైలంలో 200 టీఎంసీల నీరు ఉందన్నారు. మంగళవారం శ్రీశైలం సమీపంలోని సున్నిపెంటలో నీటి వినియోగదారులతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. రిజర్వాయర్లు.. ఆధునిక - మిగతా3లో

### ప్రపంచంలోనే అతిపెద్ద కుంభకోణం..

## ఏపీ లిక్కర్ స్కామ్

- "గత ప్రభుత్వం ఐదేళ్లు ఇసుకలో భారీ దోపిడీ చేసింది
- లిక్కర్ స్కామ్‌లో చీమల పుట్ట కదుపుతుంటే అందరి పేర్లు బయటకు వస్తున్నాయి
- మంత్రి కొల్లు రవీంద్ర



కృష్ణా

ప్రపంచంలోనే అతిపెద్ద కుంభకోణం ఏపీ లిక్కర్ స్కామ్ అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కృష్ణా జిల్లాలోని నాగాయలంక మండలం, సోర్లగోంది గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "గత ప్రభుత్వం ఐదేళ్లు ఇసుకలో భారీ దోపిడీ చేసింది. లిక్కర్ స్కామ్‌లో చీమల పుట్ట కదుపుతుంటే అందరి పేర్లు బయటకు వస్తున్నాయి. - మిగతా3లో



## సీఎంగా డీకే శివకుమార్?

- వందమంది ఎమ్మెల్యేల మద్దతు
- రాష్ట్రంలో ఎక్కువ శాతం మంది ఎమ్మెల్యేలు డీకేఎస్ వెంట ఉన్నారు
- రాష్ట్రంలో సీఎం, డిప్యూటీ సీఎం పదవుల్లో పెనుమార్పులు చోటు చేసుకోనున్నాయనే ఊహాగానాలు

## బస్తర్‌లో మందుపాతర పేలుడు..



### జగన్ భయంకర కుట్రలకు

## తెరలేపుతున్నాడు

- ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీయాలని జగన్ కుట్ర చేస్తున్నారు
- ఓటమి తర్వాత కూడా జగన్ వైఖరిలో మార్పు లేదు
- ఓట్లు వేయలేదని ప్రజలపై అక్కసు వెళ్లగక్కుతున్నారు
- ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



## పురుషులకూ ఉచిత బస్సు ప్రయాణం?

- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తరహాలోనే
- చర్చనీయంగా సీఎం సలహాదారు బసవరాజ రాయరెడ్డి వ్యాఖ్యలు
- రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తోంది.

## ఇడుపులపాయలో మహానేతకు ఘన నివాళులు

ఇడుపులపాయ

మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి సందర్భంగా కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం వైయస్‌ఆర్ జిల్లా ఇడుపులపాయలోని వైయస్‌ఆర్ ఘాట్ వద్ద వైయస్‌ఆర్ సతీమణి వైయస్ విజయమ్మ, వైయస్‌ఆర్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు, అభిమానులు, వైయస్‌ఆర్‌సీపీ నేతలు నివాళులర్పించి, ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు







## నారా లోకేశ్ బెంగళూరు టూర్ సక్సెస్

- ఒక్కరోజులో విశాఖకు రెండు భారీ ప్రాజెక్టులు!
- నేడు బెంగళూరులో ఏపీ మంత్రి నారా లోకేశ్ పర్యటన
- విశాఖకు భారీగా తరలిరానున్న పెట్టుబడులు
- రూ.1500 కోట్లతో సత్వా గ్రూపు మిక్స్‌డ్ డెవలప్‌మెంట్ క్యాంపస్
- 10 వేల ఉద్యోగాలతో ఏఎన్ఎస్ఆర్ జీసీసీ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు
- లోకేశ్ ఒక్కరోజు పర్యటనతో 35 వేల ఉద్యోగాల కల్పన

విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ బెంగళూరులో జరిపిన పర్యటన భారీ విజయాన్ని సాధించింది. ఆయన పర్యటన ఫలితంగా విశాఖపట్నానికి రెండు భారీ ప్రాజెక్టులు రానున్నాయి. ఈ ఒప్పందాల ద్వారా నగరంలో ఏకంగా 35 వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. మంత్రి నారా లోకేశ్ - మిగతా2లో


## మళ్లీ పాత ఉద్యోగంలోకి రిషి సునాక్!

- గోల్డ్‌మన్ శాక్స్‌లో సీనియర్ సలహాదారుగా చేరిన రిషి సునాక్
- కెరీర్ ప్రారంభించిన సంస్థలోనే మళ్లీ కీలక బాధ్యతలు
- జులై ఎన్నికల్లో ఓటమి తర్వాత రాజకీయాలకు తాత్కాలిక విరామం
- అంతర్జాతీయ ఆర్థిక, రాజకీయ అంశాలపై సలహాలు ఇవ్వనున్న సునాక్
- ఈ ఉద్యోగం ద్వారా వచ్చే జీతాన్ని పూర్తిగా చారిటీకే విరాళం
- ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి అల్లుడిగా సునాక్‌కు ప్రత్యేక గుర్తింపు



## ఎర్ర సముద్రంలో లేజర్ దాడి...

- చైనాపై జర్మనీ ఆరోపణలు
- ఎర్ర సముద్రంలో జర్మనీ నిఘా విమానంపై లేజర్ దాడి
- చైనా యుద్ధ నౌక దుశ్చర్యగా జర్మనీ తీవ్ర ఆరోపణ
- చైనా రాయబారిని పిలిపించి నిరసన తెలిపిన జర్మనీ
- హూతీల నుంచి నౌకల రక్షణే ఆస్పైడ్స్ మిషన్ లక్ష్యం
- సురక్షితంగా వెనక్కి తిరిగిన విమానం, సిబ్బంది
- ఘటనపై ఇప్పటివరకు స్పందించని చైనా ప్రభుత్వం



## స్టేట్ ఫైట్‌కు సిద్ధమవుతున్నారా?

విజయవాడ

ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ నాయకులకు భయం పోయినట్లుంది. ఇన్నాళ్లు రెడ్ బుక్ అని భయపడి కొంత వెనక్కు తగ్గిన వారు ఇప్పుడు తలెత్తి మరీ తొడకొడుతున్నారు. నిన్న మొన్నటి వరకూ ఇద్దరు ముగ్గురు వైసీపీ నేతలు మాత్రమే బయటకు వచ్చి అధికార పార్టీపై విమర్శలు చేసేవారు. వరస కేసులు నమోదవుతుండటంతో పాటు అక్రమ కేసులు బనాయిస్తుండటంతో కొంతకాలం మౌనం పాటించడమే మంచిదని భావించి తమ నియోజకవర్గానికే కొందరు వైసీపీ నేతలు పరిమితం కాగా, మరికొందరు మాత్రం వ్యాపారాలు చూసుకుంటూ రాజకీయాలకు దూరంగా కాలం వెళ్లబుస్తున్నారు. అయితే కూటమి ప్రభుత్వం ఏడాది అయిన తర్వాత మాత్రం నేతలందరూ ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు.ఏడాదిలోనే కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత ఏర్పడటంతో పాటు ప్రధానంగా తమకు కూటమి వల్ల ఇబ్బందులుగా ఉన్న తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోనూ కొంత అనుకూలత కనిపిస్తుండటంతో ఇప్పుడిప్పుడే మీడియా ముందుకు వచ్చి అధికార పార్టీపై విమర్శలు చేస్తున్నారు. వల్లభనేనివంశీ, పోసాని కృష్ణమురళి, నందిగం సురేష్, కాకాణి గోవర్ధన్ రెడ్డి లాంటి వారు జైలుకెళ్లి బయటకు వచ్చారు. కేసులు పెట్టినా మహా అయితే రెండు నుంచి మూడు నెలలు జైల్లో ఉంటామని, ఆ తర్వాత నియోజకవర్గంలో సానుభూతి పెరగడంతో పాటు తమకు వచ్చే ఎన్నికల్లో అడ్వాంటేజీగా మారుతుందని లెక్కలు వేసుకుంటున్నారు. అందుకే దమ్ముంటే కేసులు పెట్టుకోవాలంటూ - మిగతా3లో





## అధికారులకు తక్షణమే సమస్యలు పరిష్కరించాలి

- తునిలో 'సుపరిపాలన తొలి అడుగు'
- జగన్‌పై మంత్రి పార్థసారథి ఫైర్
- కాకినాడ జిల్లా తునిలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం
- పాల్గొన్న మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే యనమల దివ్య
- ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రి
- పరామర్శల పేరుతో జగన్ అరాచకానికి ప్రయత్నిస్తున్నారని విమర్శ
- రెడ్ బుక్ భయం పాపాలు చేసిన వారికే

# జర్నలిస్టు పిల్లలకు నోట్ పుస్తకాలు పంపిణీ.

**అమ్మ దీవెన ట్రస్ట్ ఆధ్వర్యంలో... జర్నలిస్టులకు అండగా ఏపీయూడబ్ల్యూజే... ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు దొడ్డప్ప ఎంఈఓ లు ముఖ్య అతిథులుగా హాజరు.. భవిష్యత్తులో జర్నలిస్టులకు మరిన్ని సంక్షేమాలు అందిస్తాం..జర్నలిస్టుల సంక్షేమ, అభివృద్ధికి ఏపీయూడబ్ల్యూజే అండగా ఉంటుంది..ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు,పట్టణ కార్యదర్శులు రఫిక్ వెంకటరాముడు స్పష్టం చేశారు.**



**గుంతకల్లు జూలై 8 (ప్రజా జ్యోతి) :** అమ్మ దీవెన ట్రస్ట్ సౌజన్యంతో జర్నలిస్ట్ పిల్లలకు నోట్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో చేపట్టారు. మంగళవారం స్థానిక ఏపీయూడబ్ల్యూజే కార్యాలయంలో యూనియన్ సభ్యుల నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాని నిర్వహించారు.ఈ కార్యక్రమా న్ని ప్రింట్ మీడియా పట్టణ ప్రధాన కార్యదర్శి బి.వెంకట రాముడు అధ్యక్షతన వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు అమ్మ దీవెన ట్రస్ట్ వ్యవస్థాపకులు మేస్త్రి దొడ్డప్ప,గుంతకల్లు మండల విద్యాశాఖ అధికా రులు మస్తాన్ రావు,సుబ్బరాయుడు,ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గం అధ్యక్షులు జిఎం రఫీ,ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు శ్రీనివాసులు,ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి శివారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ దీవెన ట్రస్ట్ వ్యవస్థాపకులు దొడ్డప్ప జర్నలిస్టులను గుర్తించి జర్నలిస్టు పిల్లలకు పుస్తకాలు ఇవ్వడం గొప్ప విషయం అన్నారు.ఎందుకంటే జర్నలిస్టు పిల్లలు భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని ఒక ఆలోచనతో నోట్ పుస్తకాలు ఇవ్వడం ఒక చిన్న గిఫ్ట్ అయినప్పటికీ పిల్లల చదువులకు ఉపయోగపడు తుందని తన వంతు ఇవ్వడం ఇది గొప్ప విషయం అన్నారు. అలాగే ఇలాంటి కార్యక్రమాలు ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యం లో మరిన్ని సంక్షేమాలు అందిస్తామని తెలియజేశారు. అదేవిధంగా అమ్మ దీవెన ట్రస్ట్ వ్యవస్థాపకులు దొడ్డప్ప జర్నలిస్టులకు అండగా ఉంటానని ముందుకు రావడం ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు హరిగోపాలరావు,జన విజ్ఞాన వేదిక హరి ప్రసాద్, అమ్మ దీవెన ట్రస్ట్ సభ్యులు, గుంతకల్లు ఏపీయూడబ్ల్యూజే జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హలో ఎమ్మెల్యే ఫోన్ ఇన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజిఆర్

**హలో ఎమ్మెల్యే ఫోన్ ఇన్ కాల్ కు రహదారులు, పింఛన్, తల్లికి వందనంపై విశేష స్పందన .. నియోజకవర్గంలో పలు సమస్యలపై స్పందించిన శాసనసభ్యులు గోవిందరావు..ఫోన్ ఇన్ కాల్ కు వచ్చిన ప్రతి సమస్యను అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కారాం చేయలని ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్ ...మెలియాపుట్టి మండలంలో హీరపురం గ్రామం వద్ద బస్సు షెల్టర్ కావాలని కోరిన గ్రామస్తులు..**





**పాతపట్నం జూలై 8 ప్రజా జ్యోతి న్యూస్.** పాతపట్నం నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో శాసనసభ్యులు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన హలో ఎమ్మెల్యే ఫోన్ ఇన్ కాల్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలో ఎప్పటినుండో పేరుకుపోయిన కొన్ని సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో వాటి పరిష్కార దిశగా అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే .ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఉన్న ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలని ఫోన్ ఇన్ కాల్ కు వచ్చిన సమస్యలపై అధికారులకు తక్షణమే వాటి పరిష్కరా దిశగా పనిచేయాలని అదికారులకు ఆదేశాలు జారిచేసారు.ఈ కార్యక్రమంలో ఐదు మండలాలకు చెందిన అధికారులు ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గున్నారు...

# హామీలను నెరవేర్చిన ఘనత కూటమిదే:





సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తి'రి

**సారవకోట, జూలై 8: ప్రజా జ్యోతి న్యూస్** ఇచ్చిన హామీలను నేరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ అన్నారు.మంగళవారం స్థానిక శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి చూసినలు మేరకు సారవకోట మండలం పద్మాపురం,క్యాలవలస, మాకివలస,అలుదు, గుమ్మపాడు తదితర గ్రామాల్లో "సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని" స్థానిక నాయకులు తో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సారథ్యంలో ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటు పేదలకు సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ, ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు వెళుతోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అధోగతిపాలు చేసి అంధకారంలోకి నెట్టివేసిందన్నారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అన్నింటినీ నెరవేరుస్తూ భరోసా కల్పిస్తోందన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా మన రాష్ట్రంలో పెన్షన్ ను రూ.4వేలకు మరియు వికలాంగులకు 6 వేలు, 10 వేలు మరియు 15వేలు పెంచి ప్రతినెలా ఒకటో తేదీన లబ్దిదారుల ఇంటికి వెళ్లి అందించడం జరుగుతోందన్నారు. అలాగే దీపం పథకం ద్వారా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఎంతమంది అర్హత గల పిల్లలు ఉన్న తల్లికివందనం అమలు చేస్తున్నామని చెప్పారు. త్వరలో మహిళలకు ఉచితబస్సు ప్రయాణం,అన్నదాత సుఖీభవ, నిరుద్యోగభృతి ప్రారంభించేందుకు సన్నాహాలుప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేని వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమం'లో టీడీపీ నాయకులు పట్ట ఉమామహేశ్వరరావు, రావాడ చెంచయ్య, రావాడ జనార్దన్, అప్పలనాయుడు,శిమ్మ రామకృష్ణ, చల్ల ఆనంద్, నక్క చంద్రరావు, జన నాగరాజు, వరదు రవి తదితరులు పాల్గొన్నారు.

## ముద్దంవారిపల్లెలో పద్మశ్రీ,మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు.



**కలసపాడు జూలై 8 ప్రజా జ్యోతి.** మండలంలోని ముద్దం వారిపల్లి గ్రామంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను, ముద్దంవారిపల్లి మాజీ సైనిక్ ఉద్యోగి ఎస్. ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామస్తులందరూ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిర్భావ దినోత్సవాన్ని ఒక పండగగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యమ నేత సగిలి, జాకోబ్ టీచర్ మాట్లాడుతూ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పడినప్పటి నుండి మారుమూల ప్రాంతాలలో మరియు మన గ్రామాలలో చాలావరకు మార్పు వచ్చిందని అన్నారు. మంద కృష్ణ మాదిగ విద్యకు ప్రధాన ఇవ్వడం వల్ల నేడు దేశంలోనే అందరి చేత మనలను పొంది జాతికి వన్నెతెచ్చిన వాడన్నారు. దీనికంతటికి కారణం చదివేనని అందుకే ప్రతి ఒక్క తల్లిదండ్రులు మీ బిడ్డలను మంచిగా చదివించాలని ఆయన అన్నారు. ఈరోజు మండలమంతా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని మరియు మంద కృష్ణ మాదిగ జన్మదినాన్ని ఘనంగా జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముద్దం వారి పల్లె గ్రామస్తులు యువకులు, మహిళలు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాపట్లలో వైఎస్ఆర్ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది

**మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ఆధ్వర్యంలో విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం , రక్తదానం చేశారు**



**బాపట్ల జూలై 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని బాపట్లలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఘనంగా నిర్వహించింది. మంగళవారం బాపట్ల పట్టణంలో ఉన్న విగ్రహాలకు వైఎస్ఆర్ విగ్రహాలని సందర్శించిన మాజీ డిప్యూటీ స్పీకర్, బాపట్ల నియోజకవర్గానికి మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రజలందరి హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోయే నాయకుడిగా వైఎస్ఆర్ ను కొనియాడారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన కోన రఘుపతి, మొదటిగా స్వయంగా రక్తదానం చేశారు. యువతలో సేవా భావం పెంపొందాలన్నదే ఈ కార్యక్రమాల ఉద్దేశమని ఆయన తెలిపారు. వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ఆయనను ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిపేశాయని గుర్తుచేశారు. రక్తదాన శిబిరానికి స్థానిక యువత విరివిగా స్పందించి తమ సేవా కర్తవ్యాన్ని నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం ప్రజా నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్థానిక యువజన సంఘాల ప్రతినిధులు కాగిత సుధీర్ బాబు కోకి రాఘవరెడ్డి జోగి రాజా సిహెచ్ చెంచయ్య అడె చందు పుష్పరాజ్యం వైసిపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సంక్షేమానికి కొత్త నిర్వచనం ఇచ్చిన మహానేత వైయస్సార్:

**వైయస్సార్ చిరస్మరణీయుడు**
**కొత్తూరు మండలంలో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు**
**వాడవాడల వైఎస్ఆర్ విగ్రహాలకు ఘన నివాళులు**
**పలు సహాయక కార్యక్రమాల్లో వైసీపీ శ్రేణులు**
**వైయస్సార్ జయంతి వేడుకలతో నాయకుల్లో కొత్త ఉత్సాహం..**





**కొత్తూరు జూలై 8 ప్రజా జ్యోతి న్యూస్..** ప్రజా సంక్షేమానికి కొత్త నిర్వచనం.. పేదవాడి జీవితానికి భరోసా.. తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని సంతకం చేసిన మహానేత, మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని శ్రీకాకుళం జిల్లా వైసీపీ మాజీ కార్యదర్శి బుర్లె శ్రీనివాసరావు అన్నారు. వైయస్సార్ 76వ జయంతి వేడుకలను కొత్తూరు మండలం బిట్టు- 1 లో అత్యంత వైభవంగా నిర్వహించారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ మామిడి శ్రీకాంత్ మాట్లాడుతూ వైయస్సార్ చిరస్మరణీయుడని అన్నారు. రైతుల అభ్యున్నతి, పేదల సంక్షేమం, మహిళా సాధికారత, విద్యార్థుల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రిగా వైఎస్ఆర్ చేపట్టిన కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని, రైతులకు ఉచిత విద్యుత్ , విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, పేదలకు ఆరోగ్యశ్రీతో ఉచిత వైద్యం,108 సేవలు, రూ.2 కే కిలో బియ్యం, రైతుల పొలాలను తడిపేందుకు జలయజ్ఞం వంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానాయకుడు వైఎస్ఆర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అభిమానులు పాల్గొన్నారు..

# ప్రజా సంక్షేమానికి కొత్త నిర్వచనం ఇచ్చిన మహానేత వైయస్సార్

వైసిపి మండల అధ్యక్షుడు వీరాస్వామి
వైయస్సార్ చిరస్మరణీయుడు
పోదూరు మండలంలో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు వాడవాడల వైఎస్ఆర్ విగ్రహాలకు ఘన నివాళులు పలు సహాయక కార్యక్రమాల్లో వైసీపీ శ్రేణులువైయస్సార్ జయంతి వేడుకలతో నాయకుల్లో కొత్త ఉత్సాహం

**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్ , జూలై- 8:** ప్రజా సంక్షేమానికి కొత్త నిర్వచనం.. పేదవాడి జీవితానికి భరోసా.. తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని సంతకం చేసిన మహానేత, మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని వైసిపి పోదూరు మండల అధ్యక్షుడు కొరపాటి వీరస్వామి అన్నారు. వైయస్సార్ 76వ జయంతి వేడుకలను పోదూరు మండలంలో ప్రతి గ్రామంలో వాడవాడలా అత్యంత వైభవంగా నిర్వహించారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వీరస్వామి మాట్లాడుతూ వైయస్సార్ చిరస్మరణీయుడని అన్నారు. రైతుల అభ్యున్నతి, పేదల సంక్షేమం, మహిళా సాధికారత, విద్యార్థుల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రిగా వైఎస్ఆర్ చేపట్టిన కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని, రైతులకు ఉచిత విద్యుత్ , విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, పేదలకు ఆరోగ్యశ్రీతో ఉచిత వైద్యం,108 సేవలు, రూ.2 కే కిలో బియ్యం, రైతుల పొలాలను తడిపేందుకు జలయజ్ఞం వంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానాయకుడు వైఎస్ఆర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పెనుమదం గ్రామ అధ్యక్షుడు గెద్దాడ వెంకటరమణ, యూత్ ప్రెసిడెంట్ దిగుమర్తి నాగరాజు, మండల లీగల్సేల్ అధ్యక్షుడు ఆంజనేయులు, వైసిపి నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ బొడ్డు సూర్యరావు, పంచాయతీరాజ్ విభాగం మండల అధ్యక్షుడు కొల్ల వెంకట్రావు, నాయకులు రాము, బీరా రాజశేఖర్, దొంగ



భాస్కరరావు, బత్తుల సుధాకర్, టి.రత్నరాజు, దుక్కుపాటి జగపతి, చిన్ని, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## యంబారం గ్రామ పంచాయతీ లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్ ..

**ఎల్.ఎన్.పేట జూలై 8 ప్రజా జ్యోతి న్యూస్** ?? గ్రామ పంచాయతిలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం చేసిన శాసనసభ్యులు మామిడి గోవిందరావు .. ?? గ్రామంలో ఎంజీఆర్ పార్క్ మరియు సి.సి రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంజిఆర్.. ?? ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమాన్ని వివరించిన శాసనసభ్యులు మామిడి గోవిందరావు .. ?? ప్రతి గడపలో వెల్లువెత్తిన ఆప్యాయత అనురాగం... ?? పెన్షన్ తీసుకుంటున్న అవ్వ తాతల కళ్ళల్లో ఆనందం... ?? కన్నబిడ్డల చదువుకు సహకరిస్తున్న తల్లుల వందనం... ?? పలు సమస్యలను శాసనసభ్యులు దృష్టికి తీసుకు వచ్చిన స్థానికులు పరిష్కరించి అండగా ఉంటామని ఎమ్మెల్యే ఎంజీఆర్ భరోసా... ??దార్శనిక నేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనపై ప్రజల్లో పెరిగిన నమ్మకానికి ప్రత్యక్ష సాక్ష్యాలు.. ??ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రతి ఇంట్లో ఆత్మీయ స్వాగతం.. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనను పురస్కరించుకుని పాతపట్నం నియోజకవర్గం ఎల్.ఎన్.పేట మండలం యంబారం గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో - తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం( డోర్ టు డోర్ కాంపైనింగ్)కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు.తధననంతరం ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.అలాగే అన్నదాత సుఖీభవ మరియు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సంక్షేమ పథకాలు అమలు చేసే దిశగా అడుగులు వేస్తున్న కూటమి ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్.ఎన్.పేట మండలం ,క్లస్టర్,యూనిట్,బూత్ ఇంచార్జ్ లు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## ఐదేళ్ల వైసీపీ పాలన కన్నా.. ఏడాది కూటమి ప్రభుత్వం పాలన మిన్న:

పితాని వెంకట్ పోదూరులో ' సుపరిపాలనపై తొలి అడుగు' కార్యక్రమం ఏడాది కూటమి పాలనలో అభివృద్ధిపై ప్రచారం.. కరపత్రాల పంపిణీ ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ రాకతో పోదూరు పసుపు మయం సంక్షేమ ఫలాల లబ్ధితో కూటమి ప్రభుత్వంపై ప్రజల హర్షం

**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్), న్యూస్, మే-8 :** ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి కన్న.. ఏడాది కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి మిన్న అని ఆచంట ఎమ్మెల్యే, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్ తనయుడు కూటమి ప్రభుత్వం పాలనను ప్రశంసించారు. వైసీపీ పాలనలో పింఛన్లు పెంపు వెయ్యి రూపాయలు పెంచేందుకు ఐదేళ్ల పాలన పట్టిందని ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఒక్క సంతకంతో పింఛన్లు పెంపు చేసిన ఘనత చంద్రబాబుదేనని పితాని సత్యనారాయణ తనయుడు వెంకట సురేష్ అన్నారు.పోదూరు మండలం పోదూరులో సుపరిపాలనకు తొలి అడుగు ఏడాది పూర్తయిన సందర్భంగా గడపగడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. సూపర్ సిక్స్ పథకాలను 95% పూర్తిచేసి ఇచ్చిన హామీ ను నిలబెట్టుకున్న చంద్రబాబు నాయుడు అట్టడుగు వర్గాలను సంపన్నులుగా చేయాలని ఉద్దేశంతో పి ఫోర్ లక్ష్యమని అన్నారు. త్వరలోనే అన్నదాతలకు అన్నదాత సుఖీభవ బ్యాంకు ఖాతాలో జమ చేస్తారని అన్నారు గత పాలకులు ప్రజా సమస్యలు చెబితే వారిపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులు పెట్టేవారని కానీ కూటమి ప్రభుత్వంలో ఆ ఇబ్బందులన్నీ తొలగిపోయాయని అన్నారు. జగన్ ప్రభుత్వం గుంతలు కూడా పోర్చలేకపోయిందని ముఖ్యమంత్రి చంద్రబాబు గుంతల పోర్చడంతో పాటు కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టారని కితాబిచ్చారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం అంటూ చెబుతున్నారని వెంకట్ సురేష్ అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రుద్రరాజు రమేష్ టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు రుద్రరాజు



రవిరాజు, బొక్క సూర్యనారాయణ, ఆచంట జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు, ఉప సర్పంచి ఎస్. జయరామకృష్ణ, టిడిపి టిడిపి గ్రామ అధ్యక్షుడు బొంతు కాశి విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి కుసుమే శ్రీకాంత్, సీనియర్ నాయకులు దొమ్మేటి పురుషోత్తం, బండి సత్యనారాయణ, తిప్పా సత్యనారాయణ, మండా దుర్గారావు, కేత శ్రీను, రుద్రరాజు భాను ప్రసాద్, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మీ బెదిరింపులకు భయపడేదిలేదంటూ ముద్రగడ గిరిపై మండిపడ్డ జనసేన నాయకురాలు బార్లపూడి క్రాంతి





**కాకినాడ జులై 8 ప్రజా జ్యోతి జిల్లా స్టాంప్ రిపోర్టర్** ప్రత్తిపాడు మండలం పెద శంకర్లపూడిలో సర్పంచ్ సూర్నీడి నాగరత్నం నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జనసేన నాయకురాలు బార్లపూడి క్రాంతి ఘాటుగా స్పందించారు.ఈ సందర్భంగా క్రాంతి మీడియాతో మాట్లాడుతూ నిన్న ఆధ్యాత్మిక కార్యక్రమాల నిమిత్తం నియోజకవర్గ పర్యటనకి విచ్చేసిన నాకు సహకరించిన జన సైనికులను నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి ముద్రగడ గిరితో పాటు అనుచరుడు చల్లా సత్యనారాయణ తదితరులు బెదిరింపులకు పాల్పడుతున్నారంటూ ఫైర్ అయ్యారు.పెద్ద శంకర్లపూడి సర్పంచ్ నాగరత్నం తనయుడు సూర్నీడి సురేష్ ను ముద్రగడ పిఏ చల్లా సత్యనారాయణ బెదిరించడం ఏంటని,నువ్వు కిర్లంపూడి వస్తావా మమ్మల్ని మీ ఇంటికి రమ్మంటావా అంటూ ఫోన్లో బెదిరించడం ఏంటంటూ మండిపడ్డారు.ఉదయం 10 గంటలకు పెదశంకర్లపూడి వస్తారు అన్నారంట,మీరు చెప్పిన 10 గంటలకు గంట ముందుగా నేను వచ్చాను,రండి మీకోసమే ఎదురుచూస్తున్నాను అన్నారు.నేను ప్రత్తిపాడు నియోజకవర్గానికి ఆడపడుచునని ,నన్ను రావొద్దు అనడానికి మీరు ఎవరు అంటూ ఫైరయ్యారు.జన సైనికులకు,కూటమి నాయకులకు,తానెప్పుడూ అండగా ఉంటూ జనసేన బలోపేతానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సూర్నీడి సురేష్ కుమార్, బొంగు నాని,నల్లల రామకృష్ణ, కోరుకొండ అప్పారావు,శీరం శ్రీను,సూర్నీడి వీరబాబు,కుప్పిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ ఎన్నటికీ చిరస్మరణీయుడు

**జడ్పిటిసి సభ్యుడు పెద్దిరాజు**
**అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రదాత వైయస్ఆర్**
**పోదూరు మండలంలో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు**
**వాడవాడల వైఎస్ఆర్ విగ్రహాలకు ఘన నివాళులు**
**పలు సహాయక కార్యక్రమాల్లో వైసీపీ శ్రేణులు**
**వైయస్సార్ జయంతి వేడుకలతో నాయకుల్లో కొత్త ఉత్సాహం**

**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్ , జూలై- 8:** వైయస్సార్ ఎన్నటికీ చిరస్మరణీయుడు అని పోదూరు జడ్పిటిసి సభ్యుడు గుంటూరి పెద్దిరాజు అన్నారు.వైయస్సార్ 76వ జయంతి వేడుకలను పోదూరు మండలంలో ప్రతి గ్రామంలో వాడవాడలా అత్యంత వైభవంగా నిర్వహించారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వీరస్వామి మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి కొత్త నిర్వచనం.. ఎందరో పేదల జీవితాలకు భరోసా.. తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన మహానేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పెద్దిరాజు కొనియాడారు. రైతుల అభ్యున్నతి, పేదల సంక్షేమం, మహిళా సాధికారత, విద్యార్థుల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రిగా వైఎస్ఆర్ చేపట్టిన కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని, రైతులకు ఉచిత విద్యుత్ , విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, పేదలకు ఆరోగ్యశ్రీతో ఉచిత వైద్యం,108 సేవలు, రూ.2 కే కిలో బియ్యం, రైతుల పొలాలను తడిపేందుకు జలయజ్ఞం వంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానాయకుడు వైఎస్ఆర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోదూరు సర్పంచి చెట్టిబత్తుల సువర్ణరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి, వైసిపి మండల అధ్యక్షుడు పిల్లి నాగన్న, ఎంపీటీసీ మాజీ సభ్యుడు పోదూరి సాయిబాబా, నాయకులు గంటా గిరిబాబు, చంటి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి



**( ప్రజా జ్యోతి రిపోర్టర్ ) జూలై 08** మహానేత మాజీ ముఖ్యమంత్రివర్యులు, దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 76వ జన్మదిన వేడుకలు కర్నూల్ లో ఘనంగా నిర్వహించారు స్థానిక వైఎస్ఆర్ సర్కిల్ వైయస్సార్ విగ్రహం వద్ద ఘనంగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యుడు మణిగాంధీ వైయస్ఆర్ ట్రైన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిషన్ జిల్లా న్యాయవాదుల ఉపాధ్యక్షుడు రాజేష్ విజిలెన్స్ మాంటింగ్ కమిటీ మాజీ సభ్యుడు ప్రభుదాస్ రైల్వే ప్రసాద్ నవీన్ వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జన్మదిన కేక్ కట్ చేసి ఒకరికొకరు పంచుకున్నారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై ఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలు

**జడ్పీటీసీ దాదిపోగు సుంకన్న**



**( ప్రజా జ్యోతి రిపోర్టర్ ) జూలై 08** వెల్దుర్తి మండలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకులు,దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా జడ్పీటీసీ దాదిపోగు సుంకన్న ముస్లిం మైనార్టీ మండల కన్వీనర్ గట్టుహరీష్ ఎస్సీ సెల్ అధ్యక్షులు నాయకంటి రాజు దేవరాజు, మధ్యరాజన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జడ్పీటీసీ సుంకన్న మాట్లాడుతూ,సంక్షేమానికి,అభివృద్ధికి పెద్దపీట వేయడంతో పాటు,రాజకీయంలో విలువలు,విశ్వసనీయత తనదైన ముద్ర వేస్తూ,శత్రువైన సహాయం కోసం వస్తే సహాయం చేసే గొప్ప గుణం ఉన్న నాయకులు వైయస్ రాజశేఖర రెడ్డి అని గుర్తు చేశారు.రాజన్న తరువాత మన జగనన్న అడుగుజాడల్లో నడుస్తూ,రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నడుస్తున్న అరాచక పాలనను త్వరలోనే చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల నాయకులు ముత్యాల దేవరాజు, రాజు, అనకల బాలజి శంకర్ ,రమేష్ వివిధ అనుబంధ విభాగాల నాయకులు,ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగుల కోసం ఎమ్మెల్యే వేగేశన సాయం ఒక్కోట్రై సైకిల్ ఖర్చు 42,000వేలు



**బాపట్ల జులై 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణం సూర్యలంక రోడ్ లో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు దివ్యాంగుల పట్ల తన మానవతా హృదయాన్ని చాటారు. వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొత్తం 2,10,000 లక్షల పదివేల రూపాయలు వ్యయంతో ఐదు బ్యాటరీ ట్రై సైకిళ్ళను పంపిణీ చేశారు. ఒక్కొక్క ట్రై సైకిల్ ఖర్చు 42,000 వేల రూపాయలుగా ఉండటం విశేషం.ఈ కార్యక్రమంలో పాల్గొన్న దివ్యాంగులు,ట్రై సైకిళ్లను అందుకుని హర్షం వ్యక్తం చేశారు. ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవడంలో ఇది చాలా ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉండే ప్రజాప్రతినిధిగా తన సేవను నిరూపించుకుంటున్న ఎమ్మెల్యే వేగేశనకు. ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు అభినందనలు తెలియజేశారు. ప్రజల అవసరాలను ముందుగా గుర్తించి, స్వంత వనరులతోనైనా సేవ చేయాలనే తపనతో ముందడుగు వేస్తున్న ఎమ్మెల్యే వేగేశన చర్యలు ప్రశంసనీయం అని కొని ఆడారు

# మామిడి శ్రీకాంత్ ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్ఆర్ 76వ జయంతి వేడుకలు.





**పాతపట్నం జూలై 8 ప్రజా జ్యోతి న్యూస్** పేద ప్రజల గుండె చప్పుడు దివంగత నేత, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి అని వైకాపా కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్, మామిడి శ్రీకాంత్ పేర్కొన్నారు. వైఎస్సార్ జయంతి వేడుకలను పాతపట్నంలోని మామిడి శ్రీకాంత్ క్యాం కార్యాలయంలో వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పార్టీ కేడర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడి కన్నీళ్ల అర్థం గ్రహించి అందుకు అనుగుణమైన పథకాలతో వాళ్ల బాధలన్నీ తీర్చిన మహనీయుడు వైఎస్సార్ అని కొనియాడారు. డాక్టర్ కోర్సు చదివి చుట్టుపక్కల ప్రాంతాల అందరి చేత రూపాయి డాక్టర్గా గౌరవించబడ్డారు. ప్రజలకు ఆయన అను నిత్యం సేవచేస్తూ వారి అభిమానాన్ని పొందాలన్న తపన, లక్ష్యంతో డాక్టర్ వృత్తి నుండి రాజకీయ రంగంలోకి అడుగిడి ఎన్నెన్నో కష్టాల్ని, ఆటుపోట్లను వెన్నుపోట్లను ఎదుర్కొన్నారన్నారు. పేదలన్నా, రైతులన్నా ఆయనకెందుకో ఎనలేని ప్రేమ ఉండేదన్నారు. ప్రాజెక్టులు నిర్మించాలని, రైతులకు మంచి చేయాలనే అభిలాష రాజశేఖర్రెడ్డికి అధికారాన్ని కట్ట బెట్టిందని శ్రీకాంత్ గుర్తు చేశారు. తన పాదయాత్ర లో ఇచ్చిన మాటకు కట్టుబడి, ఇచ్చిన హామీని ప్రమాణ స్వీకార సభలోనే ఉచిత విద్యుత్ పైల్పై సంతకం పెట్టి కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టిన నాయకుడు వైఎస్సార్ అన్నారు. నిరుపేదలకు లక్షలాది ఎకరాల భూముల పంపిణీ, డ్వాక్రా సంఘాలకు పెద్ద ఎత్తున రుణాలు, వృద్ధులు, వితంతువులకు పేదరికమే ప్రాతిపదికగా పింఛన్లు అందించిన ఘనత వైఎస్సన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించే ఆరోగ్యశ్రీ పథకం, పేద ప్రజలకు అపార్ట్ మెంట్ తరహాలో ఇళ్లు నిర్మించిన ఘనత కూడా రాజశేఖర్ రెడ్డికే దక్కుతుందని మామిడి శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 4మండలాలకు చెందిన వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# అపర భగీరథుడు డాక్టర్ వైయస్ఆర్.

**పోడూరు, జులై 8,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**అపర భగీదరుడు వైస్సార్ అని మాజీమంత్రి చెరుకువాడ శ్రీరంగనాధరాజు తనయుడు చెరుకువాడ వెంకట నరసింహారాజు అన్నారు. దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి వేడుకలను ఆచంటలో వైసీపీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కేక్ కట్ చేసి జయంతి శుభాకాంక్షలు తెలిపారు, ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన మైనారిటీ వర్గాల ఆశాజ్యోతి పేదల పాలిట పెన్నిధి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజాశేఖర్ రెడ్డి అని కొనియాడారు, మహానేత వైయస్ఆర్ ఆశయ సాధన కోసం ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి స్థాపించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ వైయస్సార్ కు నివాళులర్పించడం జరిగింద న్నారు, వైయస్సార్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికీ కొనసాగించడం జరుగుతుందని అన్నారు, ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాల న్నారు .రాజన్న కలలను సాకార దిశగా జగన్ ముఖ్యమంత్రి చేసేవిధంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.వైసీపీ అభివృద్ధికి పాటుపడుతున్న నాయకులకు కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు, నియోజకవర్గం లో ని పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఏ కష్టమొచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు, అనంతరం వృద్ధులకు బ్రెడ్ పండ్లు అందజేశారు, ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకు లను సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆచంట పరిశీలకులు ఖండవల్లి వాసు, పోడూరు జడ్పిటిసి గుంటూరు పెద్దిరాజు, పెనుమంట్ర జడ్పిటిసి శ్రీమతి కర్రీ గౌరీ సుభాషిని, నియోజకవర్గంలో నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు ఎంపీటీసీలు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో



వివిధ హోదాల లో ఉన్నా ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాతృ మరణాలను శిశు మరణాలను అరికట్టండి

డాక్టర్ జి.రాజేష్ కుమార్ మెడికల్ ఆఫీసర్

**బద్వేల్ జూలై 8 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మండల పరిధిలోని తొట్టిగారిపల్లె ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు మంగళవారం నాడు మున్సిపాలిటీ పరిధిలోని గ్రామ,వార్డు సచివాలయం సిబ్బంది అయిన ఏ ఎన్. యం, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ఆశా కార్యకర్తలకు డాక్టర్ జి.రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జి. రాజేష్ కుమార్ మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణలో భాగంగా ప్రతి గర్భిణీ స్త్రీ సంరక్షణ,బాలింత సంరక్షణ, శిశు సంరక్షణ నూటికి నూరు శాతం సంరక్షించిన బాధ్యత ఆరోగ్య సిబ్బందిపై ఎంతైనా ఉందన్నారు, అదేవిధంగా సమాజంలో క్షయ వ్యాధి వ్యాప్తి ఎక్కువగా ఉండటం వలన అనుమానిత కేసులను నమోదు శాతము పెంచాలన్నారు, కుష్టి వ్యాధి పైన కూడా అనుమానిత కేసులను నమోదు చేయాలన్నారు. ఇతర జాతీయ కార్యక్రమంలో అన్ని కూడా సక్రమంగా సరైన పద్ధతుల్లో నిర్వహించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ఉన్నత స్థాయి పెంచాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ జె వినయ్ కుమార్ మాట్లాడుతూ పట్టణ మరియు గ్రామీణ ప్రాంతంలో పనిచేయు ఆరోగ్య సిబ్బంది 108,104,తల్లి బిడ్డఎక్స్ప్రెస్ యొక్క ఆవశ్యకతను తెలియజేసి మరియు సంక్రమణ అసంక్రమణ వ్యాధులు నివారణ కోసం సక్రమంగా సర్వే నిర్వహించి,రాష్ట్ర బాలుర శిశు సురక్ష కార్యక్రమం కూడా నూటికి నూరు శాతం స్క్రీనింగ్ జరిపి సరైన సమయంలో వైద్యము అందించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య మాట్లాడుతూ ప్రతి జాతీయ కార్యక్రమం పైన 108,102 తల్లి బిడ్డల ఎక్స్ప్రెస్ యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజల్లో అవగాహన కల్పించి అత్యవసర సమయంలో 108 ఉపయోగించి ఇంటి వద్ద కాన్పులు జరగకుండ ఆస్పత్రులు కాన్పులు జరగాలని,ప్రతి పుట్టిన 0.5ఐదు సంవత్సరాల వరకు వ్యాధి నిరోధక టీకాల పైన ప్రజలకు అవగాహన కల్పించాలని ఆశా కార్యకర్తలకు



మరియు వైద్య సిబ్బందికి ఆరోగ్య విద్య ద్వారా అవగాహన కల్పించారు, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ శంభు ప్రసాద్ మాట్లాడుతూ స్పర్శ లేని మచ్చలు ఎవరికైనా ఉంటే అనుమానిత కుష్టి వ్యాధిగా నిర్ధారించి హాస్పిటలకు రేఫరల్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సౌమ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ శంభో ప్రసాద్, ఏ ఎన్ యం లు, సూపర్వైజర్స్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు





అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రదాత వైయస్ఆర్
తెలుగు ప్రజల గుండెల్లో శాశ్వత స్థానాన్ని అందుకున్న మహనీయుడు
మీ బాటలోనే నడచి మీ ఆశయాలను నెరవేరుస్తాం

**బూర్జ జులై 8 (ప్రజా జ్యోతి):** అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రధాత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్బం గా మదనాపురం గ్రామంలో నిర్వహించిన వైఎస్ఆర్ జయంతి వేడుకలలో మదనాపురం జంక్షన్ లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి ఆముదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గిరిజన వృద్ధ మహిళలకు ,పేదవారికి పండ్లు , దుప్పట్లు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా చింతాడ రవికుమార్ మాట్లాడుతూ వైఎస్ఆర్ హయాంలో అభివృద్ధి పరుగు లు పెట్టిందన్నారు.ఆరోగ్యశ్రీ, 108, 104, అర్హులందరికీ ఇళ్ళు, ఉచిత విద్యుత్,రుణ మాఫీ,ఫీజు రీయంబర్స్మెంట్ తదితర ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయార న్నారు.పేదలకు దేవుడు లాగా నిలిచి,అపర భగీరథుడుగా మహానేత వైఎస్ఆర్ పేరొందారన్నారు.ప్రతి ఒక్కరు స్మరించుకుంటున్న మహా నాయకుడు వైయస్సార్ అని తెలిపారు.సంక్షేమానికి పేట్టిన పేరు వైఎస్ఆర్ అని,రైతుల, విద్యార్థుల,బడుగు బలహీన వర్గాల,మైనారిటీల సంక్షేమం కోసం ఆలోచించి ప్రతి ఒక్కరికి అండగా నిలిచారన్నారు.రైతు ను రాజు చేసింది వైఎస్ఆర్ అని అన్నారు.మహా నేత ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయ న్నారు. వైఎస్ఆర్ పాలన స్వర్ణయుగంగా సాగిందన్నారు. వారి హయాంలో రాష్ట్రంలో ఎక్కడా పూరిగుడిసె లేకుండా అర్హులందరికీ పక్కా భవనాలు ఇచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు.వైఎస్ఆర్ బాటలోనే పయనించి వారి ఆశయాలను సాధిస్తామన్నా రు.జోహార్ వైఎస్ఆర్... వైఎస్ఆర్ జోహార్ అంటూ పెద్దఎత్తున కార్యకర్తలు నినదించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు ఖండపు గోవిందరావు, బొడ్డేపల్లి నాగరాజు , ఎంపీటీసీలు సర్పంచులు కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన మహానేత వైయస్సార్ 76వ జన్మదిన వేడుకలు.



**పాతపట్నం జూలై 8 ప్రజా జ్యోతి న్యూస్..** పేద ప్రజల ఆశాజ్యోతి సంక్షేమ సారధి అపర భగీరధుడు తెలుగు ప్రజల గుండెల్లో వెలుగు కిరణం 'వైఎస్సార్' అని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి పేర్కొన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా మంగళవారం పాతపట్నం మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రి కూడలి వద్ద ఉన్న రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రెడ్డి శాంతి మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు ఎప్పటికీ మరువలేని మహాగొప్ప వ్యక్తి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ప్రతి పేదవాడి కన్నీళ్ల అర్థం గ్రహించి అందుకు అనుగుణమైన పథకాలతో వాళ్ల బాధలన్నీ తీర్చిన కల్పవల్లిగా కొనియాడారు. పేదలన్నా, రైతులన్నా ఆయనకెందుకో ఎనలేని ప్రేమ ఉండేదన్నారు. ప్రాజెక్టులు నిర్మించాలని, రైతులకు సాగునీరు అందించాలనే అభిలాష ఉండేదని రెడ్డి శాంతి గుర్తు చేశారు. వైయస్సార్ పాద యాత్ర ప్రజల హృదయాలకు దగ్గర చేసిందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, ఇచ్చిన హామీని ప్రమాణ స్వీకార సభలోనే ఉచిత విద్యుత్ పైల్పై సంతకం పెట్టి కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారన్నారు. రాజశేఖర్ రెడ్డి హయాంలో ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేసి రైతుల జీవితాల్లో ఆనందాన్ని కురిపించారన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి 2004 నుంచి 2009 వరకు రాష్ట్రాన్ని స్వర్ణయుగంగా తీర్చిదిద్దారన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ, 108, 104 అంబులెన్సులు, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, ఉచిత విద్యుత్ రాయల సీమకు కృష్ణాజలాలు, పోలవరం ప్రాజెక్టుకు అంకురార్పణ, రచ్చబండ తదితర పథకాలు చరిత్రలో నిలిచేలా చేశాయన్నారు. ఈ కార్యక్రమంలోవైసీపీ మండల అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బి.నారాయణ మూర్తి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ మడ్డు తాతయ్య మాస్టారు, అమర రమణ, గణపతి మధుబాబు, ఏనుగుతల సూర్యం, తూలుగు ప్రవీణ్, పనుకు మోహన్ గోకవలస రాము,బొంగు శ్రీరాములు, బమ్మిడి శేఖర్, డకర చిన్నారావు, మజ్జి వరదరాజులు, మజ్జి ధర్మారావు, మహిళలు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు. వైకాపా నాయకులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ను, ఆయన సోదరుడు గమ్మునూరు నారాయణస్వామిని సన్మానించిన మైనార్టీ నాయకులు



**గుంతకల్లు జులై 8 (ప్రజాజ్యోతి):** తెలుగుదేశం పార్టీ మైనారిటీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా షేక్ ఫజులూరు రెహమాన్ ని నియమించినం దుకు మంగళవారం పట్టణంలోని పరిటాల రవి కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకి, ఆయన సోదరు గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామికి ధన్యవాదాలు తెలుపుతూ సత్కరించిన కృతజ్ఞతలు తెలిపిన షేక్ ఫజ్లూరు రెహ్మాన్ మరియు మైనారిటీ నాయకులు ఈ సందర్భంగా షేక్ ఫస్లూరు రహమాన్ మాట్లాడుతూ నన్ను టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ఎమ్మెల్యే కుటుంబానికి రుణపడి ఉంటానని, ఎమ్మెల్యే మాట కట్టుబడి ఉంటానని, మైనారి టీల,తెలుగుదేశం పార్టీ బాగుకోసం కృషి చేస్తానని షేక్ పజ్లూర్ రెహమాన్ తెలిపారు.

## మానవ జీవితంలో అతి ముఖ్యమైనవి వృక్షాలే

...... మార్క్ ఫెడ్ డైరెక్టర్ రామకృష్ణ నాయుడు



**బూర్జ జూలై 8 (ప్రజా జ్యోతి)** మండలంలోని బూర్జ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఎన్ఆర్ఈజీఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మార్క్ ఫెడ్ డైరెక్టర్ రామకృష్ణ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ నాయుడు మాట్లాడుతూ చెట్లు లేనిదే మానవాళికి మనుగడ లేదని, మానవ జీవితంలో అతి ముఖ్యమైనవి వృక్షాలే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తిరుపతిరావు, ఎం పి టి సి పోలినాయుడు, సర్పంచ్ అనురాధ, ఎన్ఆర్ఈజీఎస్ ఏవో, ఈసీ, అప్పల పేట సర్పంచ్ కోరికన రాజు, కూటమి నాయకులు వేపారి వెంకటేష్, తదితరులు పాల్గొనడం జరిగింది.ం

## ఘనంగా మాసివ్ ప్లాంటేషన్ ప్రోగ్రామ్.

సుమారు 600 నాటిన మొక్కలు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీఓ మంగాకుమారి.



**పోడూరు, జులై 8,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**రాష్ట్ర వ్యాప్తంగా మాసీవ్ ప్లాంటేషన్ ప్రోగ్రాం ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమము లో భాగముగా పోడూరు మండలం నందు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఎంపీడీఓ మంగాకుమారి సమక్షంలో, కూటమి నాయుకుల సమక్షం లో మంగళవారం రైతు పొలములో 8.48 ఎకరాలకు 1246 పండ్ల మొక్కలు, 3.80 ఎకరాల పంచాయతీ చెరువుల గట్లపై 262 కొబ్బరి మొక్కలు,రోడ్డు ఇరువైపుల 2కి మీ.మేరా 600 మొక్కలు నాటినట్లు ఎంపీడీఓ బి మంగాకుమారి తెలిపారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ ఈ పథకంలో 3 సంవత్సరాల పెట్టుబడి ఉపాధి హామీ నిధులు నుండి వచ్చునని,సన్న చిన్న కారు రైతులు 0.20 ఎకరాల నుండి 5 ఎకరాలు లోపు ఉన్నవారు అర్హులు అని తెలిపారు . కవిటం గ్రామ పంచాయతీ చెరువు వద్ద మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధి అదనపు అధికారి కె బాబూరావు,గ్రామ కార్యదర్శి కృష్ణ కుమారి, మేడపాటి గంగాధర రెడ్డి, గ్రామ టీడీపీ అధ్యక్షులు గుబ్బల అప్పన్న ,ఫీల్డ్ అసిస్టెంట్ బి సునీల్ పాల్గొన్నారు.

# పాలకొల్లులో ఘనంగా జరిగిన వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు.

**పాలకొల్లు. ప్రజా జ్యోతి (కొట్టి రామం) జూలై 8.** మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను పాలకొల్లు నియోజవర్గ పరిధిలోనిపాలకొల్లు, యలమంచిలి, పోడూరు మండల కేంద్రాలలోనూ పలు గ్రామాలలోనూ వైఎస్ఆర్పి నాయకులు ఘనంగా జరిపారు. పాలకొల్లు నియోజకవర్గం వైయస్సార్ సీపీ ఇన్ చార్జ్ గుడాల శ్రీ హరిగోపాల రావు ఆధ్వర్యంలో వైసీపీ కార్యాలయంలో మంగళవారం జరిగిన వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 76వ జయంతి వేడుకలలో గుడాల శ్రీహరి గోపాలరావు పలువురు నాయకులు వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి చిన్న వయస్సులోనే రాజకీయాలలో ప్రవేశించి ఎమ్మెల్యేగా ఎంపీగా పీసీసీ అధ్యక్షునిగా ముఖ్యమంత్రిగా పేద ప్రజల సంక్షేమానికి ఎంతో పాటుపడ్డారన్నారు. ముఖ్యమంత్రిగా పరిపాలనలో అందరి



ప్రశంసలు పొందిన వైయస్సార్ చిరస్మరణీయుడని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గుడాల గోపి సతీమణి గుడాల మంగతయారు పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి లో పేసెంట్లు కి పండ్లు, బ్రేడ్ లు పంపిణి చేశారు. నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణం రాజు వైస్సార్సీపీ నాయకులు గుణ్ణం నాగబాబు యడ్ల తాతాజీ చెల్లెం ఆనంద్



ప్రకాష్ చిలుకూరి కుమార దత్తాత్రేయ వర్మ , ఎంపీపీ ఇనుకొండ ధనలక్ష్మి రవికుమార్,ఉచ్చుల స్టాలిన్ కోరాడ శ్రీనివాస్ కొత్రపాటి వీరస్వామి పి ఏసురాజు కత్రా జయసరిత మద్దా చంద్రకళ, మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాహృదయాలలో చెరగని ముద్ర వైఎస్ రాజశేఖర్ రెడ్డి.

**ఘనంగా వైఎస్ఆర్ 76జయంతివేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసిన వైసీపీ సీనియర్ నాయకులు వైట్ల కిషోర్ కుమార్.**

**పోడూరు,/ ఆచంట, జులై 8,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ చరిత్రలో జనహృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న మహానేత వైయస్ఆర్ అని వైసీపీ నాయకుడు వైట్ల కిషోర్ కుమార్ కొనియాడారు. పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలంలో మంగళవారం మహానేత వైయస్ఆర్ 76వ జయంతి సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి ఆచంట లోని దివంగత మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం కేక్ కట్ చేసిఅభిమానులకు పంచారు .పేదలకు పళ్ళు,రొట్టెలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల హృదయాల్లో సెరగని



ముద్రవేసుకున్నారని, ప్రజల నాడి తెలిసిన మహానుభావులు అని కొనియాడారు.ఈ కార్యక్రమం లో నాయకులు మనవర్తి విజయ్ కుమార్ ,దేవిరెడ్డి రాంబాబు, వస్కా ఉమేష్, ఎమ్. నానిబాబు ,ఎంపీటీసీ లు,ఉల్లం రామానుజం, గోదవర్తి చంద్రశేఖర్, బాలిన వీరస్వామి, మనవర్తి శుభకర రావు, గోదవర్తి కృష్ణకుమార్, శీలం చిట్టియ్య,బండి మహేష్,, బండి పద్మ మోహనరావు, కరెంట్ వేంకటేశ్వరరావు, చామన



పెదబాబు, కుడిపూడి జయరాజ్,కడలి మురళి ,మొల్లేటి త్రిమూర్తులు, కేతా రామకృష్ణ, మాముదూరి శ్రీనివాస్, గుబ్బల వరలక్ష్మి, మానేపల్లి రవీంద్ర, మనవర్తి భార్గవ, గుబ్బల సతీష్,బైరిశెట్టి సింహాచలం ,నెక్కంటి నవీన్ ,బోట్ల చక్రి, వాసబత్తుల వేంకటేశ్వర రావు, గూడవల్లి నవీన్ ,పడమట సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు.

**డిపిఓ కి వినతి పత్రాన్ని అందించిన పంచాయతీ కార్యదర్శులు. కొన్ని నిబంధనలు సడలించమని అధికారులను కోరుతున్నాం.పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు పాల శారద శ్రీనివాస్.**

**పాలకొల్లు జులై 8 ప్రజాజ్యోతి ప్రతినిధి :** ఏదైనా ఒక పని చేయడానికి ఒక మనిషిని ఏర్పాటు చేసుకునేటప్పుడు అతని పనికి పిలిచి అతను చేయగలిగిన పని మాత్రమే అతనికి చెబుతాం అంతేగాని అతను మన పనికి వచ్చాడు అతనికి మనం డబ్బులు ఇస్తున్నామని మన ఇష్టానుసారంగా ప్రవర్తించి అతను మోయగలిగిన బరువు కంటే అధికమైన భారాన్ని అతను పై మోపితే అతను అసలు పని ఎగవేసి నీకు నీ పనుకో దండం అని చెప్పి వెళ్ళిపోతాడు.ఇది సమాజంలో సాధారణమైన విషయం ఇలాంటి విషయాలు నిత్యం సమాజంలో జరుగుతూనే ఉంటాయి. అంతేగాని ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో మోయలేని పనిభారాన్ని వారిపై మోపి వారిపై ప్రభుత్వం ఇష్టానుసారంగా పెత్తనం చేస్తే వారు ఎవరికి చెప్పుకోవాలో ఏమి చేయాలో తెలియక అయోమయ పరిస్థితికి గురై లేనిపోని మానసిక ఒత్తిడి తెచ్చుకుని అనారోగ్యాలు పాలవుతున్నారు.అసలు విషయానికి వస్తే రాష్ట్ర ప్రభుత్వం కూటమి పరిపాలనలో పంచాయతీ కార్యదర్శులకు అస్సలు విలువ ఇవ్వకుండా వారిని అవమానపరిచే పద్ధతిలో అనేక నూతన నిబంధనలు ప్రవేశపెట్టి వారిని ఇబ్బంది పెడుతున్నాయని పంచాయతీ కార్యదర్శులు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు.ఇదిలా ఉంచితే ఈ సందర్భంగా పశ్చిమగోదావరి జిల్లాలోని పేరు చెప్పడానికి ఇష్టపడని కొంతమంది పంచాయితీ కార్యదర్శులు తమ గోడును వెల్లడిస్తూ, వారు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. వాటిలో ముఖ్యంగా ఉదయాన్నే 7 గంటలకు పంచాయతీ కార్యదర్శులు వారు విధులు నిర్వహిస్తున్న గ్రామాలకు వచ్చి పారిశుద్ధ్య నిర్వహణపై వారు ఉన్న ఏరియాలో నిలుచుని ఆరోజు న్యూస్ పేపర్ పట్టుకుని ఫోటో దిగి ఉన్నత అధికారులకు పంపమని ఊహిం జారీ చేస్తున్నారని తెలిపారు, ఉదయం ఏడు గంటలకి డ్యూటీ కి రావాలంటే తాము ఎన్ని గంటలకు నిద్ర లేవాలనేది వారి ప్రశ్న,కట్టుకున్న భార్య, బాధ్యత గల భర్త కూడా ఈ సమయానికి నేటి రోజుల్లో నిద్ర లేవరు అనేది జగమెరిగిన సత్యం, సామాన్యంగా ఉదయం 10 గంటలకు డ్యూటీ కి వచ్చి సాయంత్రం ఐదు గంటలకు ముగించుకుని వెళుతున్నామని మరి ఉదయం ఏడు గంటలకు డ్యూటీ కి వచ్చి ఎప్పుడు ఇంటికి వెళ్లాలో కూడా మాకు ఆర్డర్స్ ఇవ్వలేదని వారు అంటున్నారు. మరీ ముఖ్యంగా చిన్నపిల్లలు ఉన్న పంచాయతీ కార్యదర్శులకు, మహిళా కార్యదర్శులకు ఈ నిబంధన పనికిరాదని దీన్ని సడలించాలని వారు కోరుతున్నారు. నూతన నిబంధనలో మరొకటి పంచాయతీ కార్యదర్శులను అవమానపరిచే విధంగా, కార్యదర్శుల పనితీరుపై ప్రభుత్వానికి నమ్మకం లేనట్టు పంచాయతీ కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్న గ్రామాల్లోని ప్రజలకు ఫోన్ చేసి ఐవిఆర్ఎస్ పద్ధతిలో ప్రజా అభిప్రాయ సేకరణ చేస్తుండడం ఎంతవరకు కరెక్ట్ అని వారు నిలదీస్తు దీన్ని కూడా సడలించాలని గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ పూర్తి స్థాయిలో జరగాలంటే ప్రభుత్వం పంచాయతీల్లో స్వీపర్లను సామర్థ్యాన్ని పెంచి వారికీ జీతం కూడాపెంచాలని కోరుతున్నారు. అలాగే సచివాలయం ఉద్యోగస్తులపై మాకు బాధ్యతనిస్తూ వారు చేయని పనికి మమ్మల్ని బాధ్యులు చేస్తూ మాపై చర్యలు తీసుకుంటున్నారని అసలు పంచాయతీ ఉద్యోగస్తులకు మాకు సంబంధం లేకుండా చేయాలని కోరుతున్నారు. ఈ విధంగా అనేక సమస్యలను పంచాయతీ కార్యదర్శి చెబుతూ గత ప్రభుత్వం అనేక ఇబ్బందులను ఎదుర్కొన్న మాకు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అయినా మాకు మంచి జరుగుతుందని ఆశపడితే మరింత కష్టం వచ్చిందని కాబట్టి ప్రస్తుత కూటమి ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులు పై దయచూపి కొన్ని నిబంధనలు సడలించి మా పనిభారాన్ని తగ్గించవలసినదిగా కోరుతున్నామని అన్నారు.ఇదే విషయంపై శనివారం పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు పాల శారదా శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) ఎన్



రామనాథరెడ్డిని కలిసి పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న పలు సమస్యల గురించి ఆయనకు వివరిస్తూ వినతి పత్రాన్ని అందించారు.తదనంతరం పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు పాల శారదా శ్రీనివాస్ మాట్లాడుతూ నూటికి నూరు శాతం పంచాయితీ నిబంధనల ప్రకారం పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లోని త్రాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ పై దృష్టి పెట్టి ఖచ్చితంగా పనిచేయాలని పంచాయతీరాజ్ చట్టంలో ఉందని దాన్ని మేము అంగీకరిస్తూనే కొన్ని నిబంధనలు సడలించమని ఉన్నతాధికారులను దయాపూర్వకంగా కోరుతున్నాము తప్ప ఇందులో ప్రభుత్వాన్ని మేము ఎటువంటి డిమాండ్ చేయటం లేదని తెలిపారు. ఉదయం 7 గంటలకే పంచాయతీ కార్యదర్శులు పనిచేస్తున్న గ్రామాలకి వెళ్లడానికి చిన్నపిల్లలు ఉన్న కార్యదర్శులకు, అత్తమామలను చూసుకోవలసిన మహిళా కార్యదర్శిలకు కొంచెం ఇబ్బంది కలుగుతున్న మాట వాస్తవమని ఈ నిబంధనను, పంచాయతీ కార్యదర్శులు పనితీరు పై నమ్మకము లేనట్టుగా ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజా సేకరణ అభిప్రాయాన్ని నిలిపివేయాలని కోరామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు దొంగ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి దేవాబత్తుల నాగదేవి, కోశాధికారి సుంకర వెంకటేష్,తోలేరు పంచాయతీ కార్యదర్శి పనింద్ర, జిల్లా కార్యవర్గం సభ్యులు,మండల కార్యవర్గం సభ్యులు తదితర పంచాయతీల నుండి కార్యదర్శులు పాల్గొన్నారు.

# దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేద్దాం.

**ఆశా వర్కర్ల యూనియన్.**

**పోడూరు / పెనుగొండ, జులై 8,ప్రజాజ్యోతి న్యూస్( రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** నేడు జరిగే అఖిలభారత కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని సిద్ధాంతం పిహెచ్సి ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు కంకిపాటి లక్ష్మి కుమారి పిలుపు ఇచ్చారు. సిద్ధాంతం పిహెచ్సి లో పీహెచ్ఎన్ కే వెంకటలక్ష్మి కి మంగళవారం సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం లేబర్ కోడ్స్ రద్దుకు, కార్మిక సమస్యలు పరిష్కారం కోసం జరిగే ఈ సమ్మెలో ఆశా వర్కర్లు అందరూ పాల్గొనాలన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రమాదకరమైన 4 లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు పోరాటంను ఆపేది లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 10 గంటల పని దినం పెంపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అధిక ధరలు అరికట్టాలని ఆశాలకు పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఆశాలకు 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, గత ఒప్పంద జీవోలను అమలు చేయాలన్నారు. నియామకాలను ప్రభుత్వమే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, సిఐటియు నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు



పాల్గొన్నారు.

## పోలవరం మండలం ఎల్లండిపేట గ్రామంలో నిన్న రాత్రి జరిగిన షార్ట్ సర్క్యూట్ వల్లపెంకుటిల్లు దగ్ధమైంది.

**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 8** అగ్ని బాధ్యత కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కోవ్వాసు జగదీశ్వరి, కుటుంబాన్ని పరామర్శించి. బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు 25 కేజీలు బియ్యం కూరగాయలుఅందజేశారు.అన్ని విధాలుగా కుటుంబాన్ని ఆదుకుంటామని డైరెక్టర్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## గుమ్మనూరు ఈశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా గుమ్మనూరు జయరాం పెళ్లి రోజు వేడుకలు

**ప్రజా జ్యోతి రిపోర్టర్ గుత్తి రామ్మోహన్** ఈరోజు గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం పెళ్లి రోజు సందర్భంగా ఆయన నివాసం నందు ఆయన కుటుంబ సభ్యులు గుమ్మనూరు నారాయణ స్వామి మరియు గుమ్మనూరు జయరాం ముద్దుల తనయుడు యువనేత పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్‌లి ఆధ్వర్యంలో వారి అమ్మ నాన్న చేత కేక్ ను కట్ చేపించి ఘనంగా పెళ్లి రోజు శు భాకాంక్షలు తెలిపి మీ అన్యోన్య దాంపత్య జీవితం ఇలాగే వందేళ్లు కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.. ఈ కార్యక్రమం లో గుమ్మనూరు ఈశ్వర్ వ్యక్తిగత సిబ్బంది పాల్గొన్నారు...



## పశు గ్రాస వారోత్సవాలు..

**సిది గ్రామంలో పాడి రైతులకు అవగాహన కల్పిస్తున్న సహాయ సంచాలకులు.**




**పాతపట్నం జూలై 8 ప్రజా జ్యోతి న్యూస్..** పాడి రైతు ప్రతి ఒక్కరు కూడా పశుగ్రాసం పై దృష్టి పెట్టి తద్వారా పాడి పరిశ్రమ లాభసాటిగా ఉండేటట్టు చేసుకోవాలని పాతపట్నం ప్రాంతీయ వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మంచి కరుణాకర్ రావు పిలుపునిచ్చారు .మండలంలో సీది గ్రామంలో పాడి రైతులకు పశుగ్రాస పెంపకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై ఏడో తారీఖు నుండి 14 వ తారీకు వరకు జరుగుతున్న పశుగ్రాస వారోత్సవాల్లో ప్రతి పాడి రైతుకు పశుగ్రాస పెంపకంపై అవగాహన కల్పించడం జరుగుతుందని చెప్పారు. పాడి రైతు తనకున్న భూమిలో కనీసం 10 వ వంతు పశుగ్రాసం కు కేటాయించాలని ఆయన చెప్పారు. పాడి పశువులకు పచ్చి మేత వేయడం వల్ల దాణా ఖర్చు తగ్గుతుందని తద్వారా పాడి పరిశ్రమ లాభసాటిగా నిర్వహించడానికి వీలవుతుందని చెప్పారు. ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా అమలు చేస్తున్న పశుగ్రాస పెంపక పథకాన్ని పాడి రైతులందరూ ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది గుణాలమ్మ ,యశ్వంత్, రామ్మోహన్ ,శ్యాంసుందర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెకు డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు..



**గుంతకల్లు జూలై 8 (ప్రజా జ్యోతి):** స్థానిక గుంతకల్ పట్టణంలోని హంపి రెడ్డి భవనం నందు డివైఎఫ్ఐ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సురేంద్రబాబు మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన కార్మికులు కర్షకులు రైతులు మొదలైన వారు నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మెకు డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని, అదేవిధంగా ఈ సమ్మెలో నిరుద్యోగ యువత పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది.కేంద్ర ప్రభుత్వంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని చెప్పి ఇప్పటికీ నిరుద్యోగులు నీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు అదే విధంగా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.ప్రతి ఒక్కరూ ఈ సమ్మెలో పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ నాయకులు వంశీ,వెంకటేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాతపట్నం లో " ఆపరేషన్ షేప్ జోన్ " పేరుతో పోలీసులు విస్తృత తనిఖీలు..




**పాతపట్నం జూలై 8 ప్రజాజ్యోతి న్యూస్..** ఆపరేషన్ సేఫ్ కార్యక్రమం లో భాగంగా పాన్ షాపు లలో ఆకస్మిక తనిఖీలను నిర్వహించారుపాతపట్నం ఎస్ఐ బి.లావణ్య,. విద్యా సంస్థలకు దగ్గర్లో సిగరెట్లు ఇతర పొగాకు ఉత్పత్తులు అమ్మేవారికి హెచ్చరికలు జారీ చేసారు..18 సంవత్సరాలలోపు వారికి పొగాకు ఉత్పత్తులు అమ్మినట్లయితే వారిపై కట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. డ్రగ్స్, గంజాయి, అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా తనిఖీలు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. ప్రజలలో పోలీసులు ఉన్నారని ధైర్యం పెంచడానికి, చట్టవ్యతిరేక కార్యక్రమాలు పాల్పడేవారికి భయం పెంచే విధంగా పోలీసులు కార్యక్రమాలు ఉంటాయన్నారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి లాంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది , రెవెన్యూ సిబ్బంది,స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు..

# హిరమండలం లో వైయస్సార్ 76వ జయంతి వేడుకలు.

**హిరమండలం జూలై 8 ప్రజా జ్యోతి న్యూస్..** నిరుపేదల గుండెల్లో వెలుగులు నింపిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా మంగళవారం హిరమండలం లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పాతపట్నం మాజీ శాసనసభ్యులు రెడ్డి శాంతి పూలమాలతో నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ఎందరుకు ఆదర్శప్రాయుడని ఆమె అన్నారు. ఆరోగ్యశ్రీ మరియు పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారిని ఆదుకుని పేదల గుండెల్లో చిరకాలము నిలిచిన నాయకుడని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు మీసాల వెంకట రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అందవరం వెంకట సురేష్, మండల వైస్ ఎంపీపీ వంగపల్లిలో సావిత్రి చిన్నారావు, మండల ప్రధాన కార్యదర్శి, లోకలాపు సావిత్రమ్మ ప్రసాద్, ఎక్స్ జెడ్పిటిసి లోలుగులక్ష్మణ్, ఎంపీటీసీలుబెవరగంగాధర్ ,సర్పంచులు, మూకల్ల ,చిన్నయ్య, దేవుదళసుందరమ్మ, వంజరాపుజ్యోతి, వంజరాపుచిరంజీవి ,పాండ్రేటిపల్లవి ,ధర్మనాధనుంజయ లక్ష్మి, మండల కోఆప్షన్ నెంబర్ విష్ణు పండా మాజీ సర్పంచ్ మామిడి గంగాధర్ మీసాల రామారావు, అల్లు శంకర్రావు, కలమట పాల్గున, మీసాలశంకర్, శిమ్మపాపయ్య ,బూడిఅప్పారావు ,నక్కఆనంద్ ,శైలాడపాపరావు ఉంకలకృష్ణ, పుప్పాల మురళి తోనంగి తవుడు కృష్ణ,లొట్టి వెంకటరావు తామాడ రామారావుపుల్లా రమణ ,వారణాసి సింహాచలం లూకాలాపు రమణయ్య, ఉంగటి మన్మధ,(ఎక్స్ ఎంపిటిసి సభ్యులు)కల్లట అప్పారావు, కొర్ను లోకనాథం, వాకాడ రాజారావు బెవర సోమేశ్ సదాశివుని రామ్ శంకర్, కేలం మూర్తి, వాకాడ రెడ్డి లొట్టి, సురేష్, తోట రమణ, సుందర్, నియోజకవర్గ వైయస్సార్సీపి కార్మిక విభాగ అధ్యక్షులు చెక్క బాలకృష్ణ, సిమ్మ పాపయ్య, ఎంపీటీసీలు సర్పంచులు వివాహాదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.



# జీవకోటికి మొక్కలే ప్రాణాధారం

**ఎంపీడీవో మంగాకుమారిపర్యావరణ పరిరక్షణకు మొక్కలను సంరక్షించాలి కాలుష్య నివారణకు మొక్కల పెంపకమే శరణ్యంకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న మొక్కల పెంపకం అభినందనీయం కవిటంలో కొబ్బరి మొక్కలు నాటిన ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, కూటమి నాయకులు చెరువు గట్లపై 252 కొబ్బరి చెట్లు, రహదారికి ఇరువైపులా 600 కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమం**



**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్, పోదూరు, జూలై – 9:** సకల జీవకోటికి మొక్కలే ప్రాణాధారమని పోదూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి (ఎంపీడీవో) బిఎస్ఎల్ మంగాకుమారి అన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా మాసివ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా కూటమి నాయకులు సమక్షంలో కొబ్బరి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఉపాధి హామీ పథకం ద్వారా రైతు పొలం 8.48 ఎకరాలకు 1,246 పండ్ల మొక్కలు, 3.80 ఎకరాల పంచాయతీ చెరువుల గట్లపై 262 కొబ్బరి మొక్కలు, రహదారికి ఇరువైపులా రెండు కిలోమీటర్ల మేర 600 మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ పథకంలో 3 సంవత్సరాల పాటు పెట్టుబడి ఖర్చు సొమ్ము రైతుకు చెల్లించడం జరుగుతుంది అన్నారు. మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అన్నారు. వాతావరణ కాలుష్యంతో ప్రకృతి వైపరీత్యాలు, వ్యాధులు సంభవిస్తున్నాయి అన్నారు. వాటి నియంత్రణకు మొక్కల పెంపకమే శరణ్యం అన్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంపకం ఎంతో అవసరమని, ప్రాణవాయువును విడుదల చేసి మనుషులు విడుదల చేసిన కార్బన్డయాక్సైడ్ని గ్రహిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి పోతంశెట్టి సూర్యనారాయణరెడ్డి, బూరాబత్తుల దుర్గాప్రసాద్, మండల ఉపాధి అదనపు అధికారి కె బాబూరావు, పంచాయితీ కార్యదర్శి కృష్ణవేణి, టిడిపి సీనియర్ నాయకులు మేడపాటి గంగాధర రెడ్డి, టీడీపీ గ్రామ అధ్యక్షుడు గుబ్బల అప్పన్న స్వామి, ప్రధాన కార్యదర్శి ఊడిగ శ్రీనివాసరావు, ఫీల్డ్ అసిస్టెంట్ బి.సునీల్ పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ గర్వించదగ్గ నాయకుడు

**,మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి**

**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** 76వ జయంతి శుభాకాంక్షలు: వైఎస్ఆర్సిపి ఎస్సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పామిడి సాకె ఓబులేసు ఈ సందర్భంగా పామిడి సాకే ఓబులేసు మాట్లాడుతూ పేదల ఆపద్బాంధవుడు మన రాజన్న గురించి నాకు తెలిసిన వాస్తవాలలో వైఎస్ఆర్ గా ప్రసిద్ధి చెందిన డాక్టర్ యెదుగూరి సందింటి రాజశేఖర రెడ్డి, ఒక చతురతగల రాజకీయ నాయకుడు మరియు ఆకర్షణీయమైన ప్రజా నాయకుడు, సమాజంలోని అణగారిన మరియు నిర్లక్ష్యం చేయబడిన వర్గాల అభ్యున్నతికి తన ఆదర్శప్రాయమైన అంకితభావం మరియు అంకితభావం ద్వారా రాష్ట్ర రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు. జూలై 8, 1949న వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలోని పులివెందులలో జన్మించిన వైఎస్ఆర్ పేదలు మరియు అణగారిన వర్గాల హక్కులను కాపాడుకోవడానికి ఎల్లప్పుడూ పోరాడారు. రాయలసీమ ప్రాంతంలో చురుకైన నాయకుడు అయిన దివంగత శ్రీ వైఎస్ రాజారెడ్డి కుమారుడు, రాజశేఖర రెడ్డి తన విద్యార్థి దశ నుండే రాజకీయాలపై ఆసక్తిని కనబరిచారు. కర్ణాటకలోని గుల్బర్గాలోని ఎంఆర్ మెడికల్ కాలేజీలో చదువుతున్నప్పుడు, ఆయన స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడిగా పనిచేశారు. తిరుపతిలోని ఎస్వీ మెడికల్ కాలేజీలో హౌస్ సర్జన్స్ అసోసియేషన్ నాయకుడిగా ఎన్నికయ్యారు. పూర్తి చేసిన తర్వాత, ఆయన జమ్మలమడుగు మిషన్ హాస్పిటల్లో కొంతకాలం మెడికల్ ఆఫీసర్గా పనిచేశారు. 1973లో, ఆయన పులివెందులలో తన తండ్రి దివంగత వైఎస్ రాజారెడ్డి పేరు మీద 70 పడకల ఛారిటబుల్ హాస్పిటల్ను స్థాపించారు. ఆయన కుటుంబం పులివెందులలో ఒక పాలిటెక్నిక్ మరియు ఒక డిగ్రీ కళాశాలను స్థాపించారు, తరువాత వీటిని ప్రసిద్ధ లయోలా గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్లకు అప్పగించారు. 1978లో క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించిన వైఎస్ఆర్, నాలుగుసార్లు రాష్ట్ర శాసనసభలోకి, అంతే సంఖ్యలో పార్లమెంటు దిగువ సభలోకి ఎన్నికయ్యారు. తాను చేసే ప్రతి పనిలోనూ విజేతగా నిలిచిన వైఎస్ఆర్, పోటీ చేసిన అన్ని ఎన్నికల్లోనూ గెలిచారు. నేటికీ ఆయన అభిమానులు "ఆయన (వైఎస్ఆర్) ఓటమిని ఓడిస్తారు" అని నినాదాలు చేస్తారన్నారు. తన 25 ఏళ్ల రాజకీయ జీవితంలో, వైఎస్ఆర్ ప్రభుత్వంలో మరియు పార్టీలో బహుళ హోదాల్లో ప్రజలకు సేవ చేశారు. ఆయన రెండుసార్లు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఉన్నారు – 1983–1985 మరియు 1998–2000. 1980–1983 మధ్య, ఆయన గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్యం మరియు విద్య మొదలైన వాటికి సంబంధించిన ముఖ్యమైన మంత్రిత్వ శాఖలను కలిగి ఉన్నారు. 1999 నుండి 2004 వరకు ఆయన పదకొండవ రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారు. తరువాత 2004 అసెంబ్లీ ఎన్నికలలో ఆయన విజయంతో ఆయన ఆంధ్రప్రదేశ్ యొక్క 14వ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి పూర్తి కాలం పాటు పనిచేశారు. ఆయన 2009 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి ఆంధ్రప్రదేశ్ యొక్క 15వ ముఖ్యమంత్రిగా తన పదవీకాలాన్ని కొనసాగించారు, (2009 సెప్టెంబర్ 2 ) ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ క్రింది ప్రాజెక్టులను చేపట్టింది. 2004లో తన పదవీకాలం మొదటి రోజున, రైతులకు ఉచిత విద్యుత్తును అందించారు. దారిద్ర్యరేఖకు దిగువన నివసిస్తున్న గ్రామీణ ప్రజలకు (తెల్ల కార్డుదారులు) రాజీవ్ ఆరోగ్య శ్రీ అని పిలువబడే ఆరోగ్య బీమా కార్యక్రమం ప్రారంభించబడింది, ఇది గరిష్టంగా ?2 లక్షల వరకు అవసరమైన ఏదైనా శస్త్రచికిత్స ఖర్చును చెల్లించడానికి వీలు కల్పిస్తుంది.ఉచిత ప్రజా అంబులెన్స్ సేవను ప్రారంభించింది.పావల వడ్డీ కార్యక్రమం ద్వారా గ్రామీణ మహిళలు చిన్న వ్యాపారాలు మరియు వ్యవస్థాపకతను ప్రోత్సహించడానికి 3% వడ్డీకి రుణాలు అందించారు. ఇందిరమ్మ ఇల్లు అనేది గ్రామీణ పేదలకు భారీగా సబ్సిడీతో కూడిన గృహాలను నిర్మించడానికి ప్రారంభించబడిన కార్యక్రమం. ఆకలిని తగ్గించడానికి రెండు రూపాయలకు కిలో బియ్యం అందించే బియ్యం పథకం. బియ్యం కనీస మద్దతు ధరను కూడా పెంచారు. వెనుకబడిన వర్గాలకు కళాశాల ట్యూషన్ ఫీజు పూర్తి రీయింబర్స్మెంట్ మరియు మైనారిటీలకు రిజర్వేషన్లు ఏర్పాటు చేయబడ్డాయి. డాక్టర్ రాజశేఖర్ రెడ్డి పదవీకాలంలో ప్రధాన ప్రాధాన్యత సామాజిక సంక్షేమంపై ఉంది, ఆయన ప్రాజెక్టులలో ఎక్కువ భాగం గ్రామీణ పేదరికాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ పథకాలతో పాటు, కేంద్ర ప్రభుత్వ ప్రధాన కార్యక్రమం %చీ=జు+ూా% అమలులో ఆయన ప్రభుత్వం ఒక ఆదర్శంగా నిలిచింది. ఆయన పదవీకాలంలో ఆయన జల యజ్ఞం ప్రాజెక్టును ప్రారంభించారు, ఇది ప్రధాన, మధ్యస్థ మరియు చిన్న నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా 10,000,000 ఎకరాల (4,000,000 హెక్టార్లు) భూమికి సాగునీరు అందించడానికి ప్రారంభించబడింది. ఇది బంజరు భూములను సాగుకు అనుకూలంగా మార్చడం ద్వారా ఆంధ్రప్రదేశ్ స్థిరమైన వ్యవసాయంలో గణనీయమైన పురోగతి సాధించడానికి సహాయపడింది. 2009 ఎన్నికలకు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ప్రధాన ప్రచార నినాదం "అభివృద్ధి మరియు విశ్వసనీయత". గత పనితీరు ఆధారంగా ఆయన ఆధిక్యాన్ని కోరుకున్నారు, కొత్త ఎన్నికల వాగ్దానాలు చేయలేదు కానీ కొనసాగుతున్న పథకాలను కొనసాగించడానికి మరియు విస్తరించడానికి ప్రతిజ్ఞ చేశారు. ప్రతిపక్ష పార్టీలు తెలుగుదేశం పార్టీ (టిడిపి), తెలంగాణ రాష్ట్ర సమితి (టిఆర్ఎస్) మరియు కమ్యూనిస్ట్ పార్టీలతో సహా అన్ని ప్రధాన ప్రతిపక్ష పార్టీలతో కూడిన 'మహాకూటమి' (మహాకూటమి) ను ఏర్పాటు చేశాయి. ఉచిత కలర్ టెలివిజన్లు మరియు ప్రత్యేకమైన నగదు బదిలీ పథకం (సిటిఎస్) సహా అనేక ప్రోత్సాహకాలను టిడిపి వాగ్దానం చేసింది. ప్రముఖ సినీ నటుడు చిరంజీవి స్థాపించిన ప్రజా రాజ్యం పార్టీ (పిఆర్పి) అనే కొత్త పార్టీ కూడా ఉంది. డాక్టర్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ పోటీలో



గెలిచి రెండవసారి అధికారంలోకి వచ్చింది, అసెంబ్లీలో 156 సీట్లు గెలుచుకుంది (148 అంటే సాధారణ మెజారిటీ). డాక్టర్ రాజశేఖర్ రెడ్డి పార్టీ మొత్తం 42 సీట్లలో 33 సీట్లను గెలుచుకుంది. డాక్టర్ రాజశేఖర్ రెడ్డికి ఇది గణనీయమైన విజయంగా పరిగణించబడింది.1969 తర్వాత ఆయన కాంగ్రెస్ పార్టీకి తన పనితీరు ఆధారంగా గెలిచిన మొదటి ముఖ్యమంత్రి అయ్యారు. డాక్టర్ రాజశేఖర్ రెడ్డి 2009–2014 కాలానికి ముఖ్యమంత్రిగా 20 మే 2009న ప్రమాణ స్వీకారం చేశారు. ఈ వేడుక హైదరాబాద్లోని లాల్ బహదూర్ శాస్త్రి స్టేడియంలో జరిగింది మరియు దాదాపు 20,000 మంది ప్రజలు హాజరయ్యారు. డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, చాలా మంది రాజకీయ నాయకుల మాదిరిగా కాకుండా, తన మాట ప్రకారం నడిచే నిజమైన భారతీయుడి స్ఫూర్తిని ప్రతిబింబిస్తాడు. ఆయన ఆలోచనలు ఆధునికమైనవి మరియు ఉత్సాహభరితమైనవిగా ఉన్నప్పటికీ, డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ఎల్లప్పుడూ ధోతీ మరియు చేనేత వస్త్రంతో చేసిన చొక్కా వంటి సాంప్రదాయ దుస్తులను ధరిస్తాడు. సహజంగానే, ఆయన కపటత్వాన్ని ద్వేషిస్తారు. "మీరు జీవించాలనుకుంటున్న సంవత్సరాలను లెక్కించవద్దు. సర్వశక్తిమంతుడు మీకు అందించిన అవకాశాలతో మీరు సమాజానికి ఎంత చేశారో మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి", ఇది తమ పరిధిలో ఉన్న పనిని కూడా చేయనందుకు సాకులు చెప్పే వారికి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి సలహా అనేవారు.. 2007లో, వైఎస్ఆర్ తన కుటుంబం ఆధీనంలో ఉన్న 1,600 ఎకరాల భూమిని "స్వచ్ఛందంగా" అప్పగించారు. ఏప్రిల్ 2008లో, వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రఖ్యాత తిరుమల–తిరుపతి కొండల అధిపతి వెంకటేశ్వర స్వామికి 1.5 కిలోల బంగారు గొలుసును విరాళంగా ఇచ్చారు. ఆయన అభిమానులకు ఆయన "పులివెందుల పులి" (పులివెందుల పులి) లాంటివారు అన్నారు.

## పామిడి టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్సిసి మొదటి సంవత్సరం విద్యార్థులకు సెలక్షన్స్ జరిగాయి



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం 8 జూలై 2025 న ఎన్సిసి మొదటి సంవత్సరం విద్యార్థులకు సెలక్షన్స్ జరిగాయి. ఇందులో 6 ఆంధ్ర బెటాలియన్ అనంతపురం నుండి హావల్దార్ కైలాష్ మరియు జెవిన్వి రావు, టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్సిసి అధికారి రామాంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్ కుమార్ పాల్గొన్నారు. ఎన్రోల్మెంట్లో భాగంగా 17 మంది బాలికలు 32 మంది బాలురు ను ఎంపిక చేయడం జరిగింది .ధన్యవాదములు.

## తుగ్గలి లో వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి ఉత్సవాలు



తుగ్గలి ప్రజా జ్యోతి మండల కేంద్రమైన తుగ్గలి లో స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి ఉత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. తుగ్గలి లోనే మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి నివాస గృహము నుండి స్థానిక వైసిపి నాయకులు,శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి ల ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ర్యాలీగా వైఎస్సార్ విగ్రహం వద్దకు బయలుదేరి వైయస్ విగ్రహానికి పూలమాలవేసి 76 వ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ యాదవ్, జెడ్పిటిసి పులికొండ నాయక్, మాజీ జెడ్పిటిసిలు జగన్నాథ్ రెడ్డి, నారాయణ నాయక్ వైసిపి నాయకులు కడమకుంట్ల అమర్నాథ్ రెడ్డి లు మాట్లాడుతూ పేదవాడి బ్రతుకును మార్చిన సంక్షేమ పథకాల రథసారథి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదల హృదయాల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. అలాగే ఆయన కుమారుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా పేద ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల హృదయాల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి కూడా స్థిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలు అందివ్వడం లేదని, అలాగే రాష్ట్రంలో అభివృద్ధి నిలిచిపోయిందని వారు అన్నారు. అందువల్ల రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైయస్ జగన్మోహన్ రెడ్డి ను ముఖ్యమంత్రిగా చేసేందుకు మనమందరం పోరాడాలని అందుకు ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రాజు, వైసిపి నాయకులు సి. దామోదర్ రెడ్డి, గిరిగేట్ల విష్ణువర్ధన్ రెడ్డి, అమీనాబాద్ రామాంజనేయులు యాదవ్, కడమకుంట్ల రాజశేఖర్, రమేష్, జొన్నగిరి నరసింహులు, వడ్డే వెంకటరాముడు, రాంపురం గంగాధర్, గోవిందరాజులు, బద్రి, రామాంజనేయులు యాదవ్ ,చిన్న కృష్ణ నాయక్, బాబు నాయక్ ,అశోక్ నాయక్ మామిల్లకుంటు సత్తప్ప, సురేష్, ఎర్రగుడి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ను కలిసిన వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా జిల్లా కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి



**ప్రజా జ్యోతి తుగ్గలి** మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ను వైయస్సార్సీపి సోషల్ మీడియా జిల్లా కార్యదర్శి బొందిమడుగులకు ఈశ్వర్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల బొందిమడుగుల గ్రామానికి చెందిన ఈశ్వర్ రెడ్డి కు వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా జిల్లా కార్యదర్శిగా పదవి రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాష్ట్రంలో పేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదని, అలాగే అభివృద్ధి నిలిచిపోయింది అన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ప్రజల తో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. తనకు పదివి రావడానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, అలాగే పదవి ఇచ్చిన వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ,వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుటాలలో దివంగత నేత వై.ఎస్. రాజాశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన...

**ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి,,**



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 8** దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను పోలవరం మండలం గూటాల గ్రామంలో ఉన్న వైయస్ఆర్సీపీ ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వైయస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి అనంతరం పూలదండలు వేసి ఘన నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. దివంగత నేత వైయస్ రాజశేఖరరెడ్డి జయంతిని పుర ష్కరించుకొని వైసిపి నాయకులు ఆయన చేసిన సేవలు పెట్టిన పథకాల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షులు సుంకర. అంజిబాబు, ఎంపీటీసీ దేగపాటి హరే రామకృష్ణ, జల్లేపల్లి. శివరామకృష్ణ, డాక్టర్ శీను, ఇమ్రాన్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు

**అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రదాత వైయస్ఆర్**
**అభివృద్ధికి నడకలు నేర్పిన నేత**
**మీ బాటలోనే నడచి మీ ఆశయాలను నెరవేరుస్తాం**





**గుంతకల్లు జులై 8 (ప్రజా జ్యోతి):** అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రధాత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భం గా గుంతకల్లు పట్టణంలో నిర్వహించిన వైఎస్ఆర్ జయంతి వేడుకలలో గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి,మునిసిపల్ చైర్మన్ ఎన్.భవాని,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గం యువ నాయకుడు ఎన్.గాదిలింగే శ్వర బాబు ( చిన్న బాబు), వైస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షు రాలు నైరుతి రెడ్డి, వైస్సార్సీపీ జిల్లా మునిసిపల్ వింగ్ అధ్యక్షులు బి.సుంకప్ప, పట్టణ వార్డు కౌన్సిలర్లు, సర్పంచులు ఎంపీటీసీలు, జడ్పిటిసిలు,మండల నాయకులు పాల్గొని పట్టణం లోని పాతబస్టాండ్ ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామారెడ్డి, గాదిలింగేశ్వర బాబు ( చిన్న బాబు) మాట్లాడుతూ వైఎస్ఆర్ హయాంలో అభివృద్ధి పరుగు లు పెట్టిందన్నారు.ఆరోగ్యశ్రీ, 108, 104, అర్హులందరికీ ఇళ్ళు, ఉచిత విద్యుత్,రుణ మాఫీ,ఫీజు రీయంబర్స్మెంట్ తదితర ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయార న్నారు.పేదలకు దేవుడు లాగా నిలిచి,అపర భగీరథుడుగా మహానేత వైఎస్ఆర్ పేరొందారన్నారు.ప్రతి ఒక్కరు స్మరించుకుంటున్న మహా నాయకుడు వైయస్సార్ అని తెలిపారు.సంక్షేమానికి పేట్టిన పేరు వైఎస్ఆర్ అని,రైతుల, విద్యార్థుల,బడుగు బలహీన వర్గాల,మైనారిటీల సంక్షేమం కోసం ఆలోచించి ప్రతి ఒక్కరికి అండగా నిలిచారన్నారు.రైతు ను రాజు చేసింది వైఎస్ఆర్ అని అన్నారు.మహా నేత ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. వైఎస్ఆర్ పాలన స్వర్ణయుగంగా సాగిందన్నారు. వారి హయాంలో రాష్ట్రంలో ఎక్కడా పూరిగుడిసె లేకుండా అర్హులందరికీ పక్కా భవనాలు ఇచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు.వైఎస్ఆర్ బాటలోనే పయనించి వారి ఆశయాలను సాధిస్తామన్నా రు.జోహార్ వైఎస్ఆర్... వైఎస్ఆర్ జోహార్ అంటూ పెద్దఎత్తున కార్యకర్తలు నినదించారు.

# నేడు జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**బైక్ ర్యాలీ నిర్వహించిన సిఐటియు**
**ఏఐటీయూసీ ప్రజాసంఘాలు**





**ప్రజా జ్యోతి పత్తికొండ** లేబర్ లేబర్ కోడ్ రద్దు పై కార్మిక చట్టాల పునరుద్ధరణకై జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మంగళవారం సిఐటియు, ఏఐటియుసి, ఆధ్వర్యంలో పత్తికొండ స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని సిఐటియు జిల్లా నాయకులు దస్తగిరి, ఏఐటియుసి జిల్లా నాయకులు ఎన్. కృష్ణ, జండా ఊపు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఈ సార్వత్రిక సమ్మెలో కార్మిక సంఘాలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కార్మికుల పనిగంటలు లేబర్ కోడ్ కార్మిక చట్టాలు పునరుద్ధరణకు సిఐటియు ఏఐటియుసి ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ సభ నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి డి. గోపాల్ సిఐటియు నాయకులు ఎం. రవిచంద్ర, ఏఐటియుసి మండల కార్యదర్శి ఏం. రంగన్న, ఏఐటీయూసీ నాయకులు గుండు బాషా, సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు కాశి, సిఐటియు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రభాకర్, సివిల్ సప్లై గోడౌన్ హమాలీలు పాతపేట హమాలీలు తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి వైఎస్సార్









**సంక్షేమానికి సరికొత్త నిర్వచనం అందించిన మహానేత**
**తెలుగు ప్రజల గుండెల్లో ఆయన స్థానం చిరస్మరణీయం**
**పొందూరు లో వైభవంగా వైఎస్సార్ 76 వ జయంతి వేడుకలు**
**అధిక సంఖ్యలో పాల్గొన్న మండల ,జిల్లా కేడర్ నాయకులు**
**తండ్రికి తగ్గ తనయుడిగా ప్రజల కోసం నిలిచిన వైసిపి అధినేత రాష్ట్రంలో కొనసాగుతున్న రాక్షస పాలనకు త్వరలోనే ముగింపు పలుకుదాం రాజన్న రాజ్యం కోసం**
**ప్రజల ఎదురుచూపులు వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు**

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** పేదలకు పెన్నిధి ,సంక్షేమ సారథి అయినటువంటి దివంగత నేత , మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సంక్షేమానికి నిర్వచనంగా నిలిచారని వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు అన్నారు. వైఎస్సార్ 76 వ జయంతి వేడుకలను పురస్కరించుకుని పొందూరు మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ జంక్షన్ వద్ద మండల ,జిల్లా పార్టీ కేడర్ నాయకులతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుంపల రామారావు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కేడర్ నాయకులు , కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడి కన్నీళ్ల అర్థం గ్రహించి అందుకు అనుగుణమైన పథకాలతో వాళ్ల బాధలన్నీ తీర్చిన మహనీయుడు వైఎస్సార్ అని కొనియాడారు. డాక్టర్ కోర్సు చదివి చుట్టుపక్కల ప్రాంతాల అందరి చేత రూపాయి డాక్టర్ గా గౌరవించబడ్డారన్నారు.ప్రజలకు ఆయన అను నిత్యం సేవచేస్తూ వారి అభిమానాన్ని పొందాలన్న తపనతో, లక్ష్యంతో డాక్టర్ వృత్తి నుండి రాజకీయ రంగంలోకి అడుగిడి ఎన్నెన్నో కష్టాల్ని, ఆటుపోట్లను వెన్నుపోట్లను ఎదుర్కొన్నారని తెలిపారు. పేదలన్నా, రైతులన్నా ఆయనకెందుకో ఎనలేని ప్రేమ ఉండేదన్నారు. ప్రాజెక్టులు నిర్మించాలని, రైతులకు మంచి చేయాలనే అభిలాష రాజశేఖర్ రెడ్డికి అధికారాన్ని కట్ట బెట్టిందని పేర్కొన్నారు.తన పాదయాత్ర లో ఇచ్చిన మాటకు కట్టుబడి, ఇచ్చిన హామీని ప్రమాణ స్వీకార సభలోనే ఉచిత విద్యుత్ ఫైల్ పై సంతకం పెట్టి కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టిన నాయకుడు వైఎస్సార్. రాజశేఖర్ రెడ్డి హయాంలో ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేసి రైతుల జీవితాల్లో ఆనందాన్ని కురిపించారన్నారు. ఆయన నెరవేర్చిన మరో కష్టమైన హామీ రైతు రుణమాఫీ అని ,కేంద్రాన్ని బలవంతంగా ఒప్పించి దాన్ని రాష్ట్రాల్లో అమలు చేసిన ఘనుడు రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. అభివృద్ధి, సంక్షేమం రెండూ తనకు రెండు కళ్లుగా భావించి రెంటికీ సమ ప్రాధాన్యతనిచ్చి 2004 నుంచి 2009 వరకు రాష్ట్రాన్ని స్వర్ణయుగంగా తీర్చిదిద్దారన్నారు . ఫీజు రీయింబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ, 108, 104 అంబులెన్సులు, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, ఉచిత విద్యుత్ రాయల పోలవరం ప్రాజెక్టుకు అంకురార్పణ, రచ్చబండ మొదలగునవి దిగంగత సీఎంను చరిత్రలో నిలిచేలా చేశాయన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టి పేదవాడు కూడా ధైర్యంగా పెద్దపెద్ద కార్పొరేట్ హాస్పిటల్స్ లోకి అడుగుపెట్టి వైద్యం చేసుకునే భాగ్యాన్ని కలిగించారని తెలిపారు.దీనివల్ల ప్రతి పేదవాడి హృదయంలోనూ రాజశేఖర్ రెడ్డి ఒక ఆరని జ్యోతిలా మిగిలిపోయారన్నారు..ఆయన ప్రవేశపెట్టిన ఫీజురీయింబర్స్ మెంట్ పథకం విలువ వెలకట్టలేనిదన్నారు. ఎన్నో వినూత్న సంస్కరణలకు నాంది పలికిన వైఎస్సార్ రాజకీయ ప్రస్థానం చరిత్రలోనే ఒక మైలురాయి అని పేర్కొన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా వైసిపి పార్టీ అధినేత ,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లలో ప్రవేశ పెట్టిన పథకాలు ఇతర రాష్ట్రాలకు సైతం ఆదర్శంగా నిలిచాయన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాక్షస పాలన సాగుతుందన్నారు. ఏడాదిలోనే కూటమి పాలనతో అసంతృప్తి వ్యక్తం చేసిన ప్రజలు రాజన్న రాజ్యం కోసం ఎదురు చూస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో రిటైర్డు ఆర్. ఐ. ఓ దుంపల శ్యామల రావు , జిల్లా ఉద్యోగుల, పెన్షనర్ల విభాగం అధ్యక్షులు పప్పల రాధాకృష్ణ , మాజీ మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్ ,మాజీ జెడ్పీటీసీ లోలుగు శ్రీరాములు నాయుడు ,తమ్మినేని మురళీ కృష్ణ బొడ్డేపల్లి గంగాధర్ ,పైడి లోకనాథం,పైడి నాగభూషణం పైడి రామకృష్ణా రావు సింగూరు తేజేశ్వర రావు గురుగుబెల్లి లక్ష్మణ రావు , గురుగుబెల్లి కృష్ణారావు , గురుగుబెల్లి గోపాల రావు , చింతాడ రమణ, దుంపల వాసుదేవ రావు ,పొన్నాడ సత్యం , బాడాన ఈశ్వర రావు ,తమ్మినేని అనంత్,పైడి వెంకట రమణ ,మహిళలు ,విద్యార్థులు,మండల సర్పంచులు , ఎంపిటిసిలు, వివిధ హోదాల్లో గల కేడర్ నాయకులు , జిల్లా సామాజిక సభ్యులు ,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గోదావరి వరదలకు,కొట్టుకు వస్తున్న విషసర్పాలు

**కన్నాపురం వెళ్లే అడ్డ రోడ్డు సమీపంలో రోడ్డు మీదకు వచ్చిన రత్తా పొడ**



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 8** ఎగువ ప్రాంతాల్లో కురిసే వర్షాలకు వరద ప్రభావం ఎక్కువగా ఉండడంతో గోదావరి వరదలకు, కొట్టుకు వస్తున్న విషసర్పాలు. మంగళవారం ఉదయం పోలవరం నుండి కన్నాపురం వెళ్లే అడ్డ రోడ్డు సమీపంలో రోడ్డు మీదకు వచ్చిన కొండచిలువ బైక్ మీద ప్రయాణం చేసే వారు కాళ్ళ నడకతో వెళ్లేవారు రాత్రి సమయంలో జాగ్రత్త వహించగలరని పలువురు సూచిస్తున్నారు.

## తుగ్గలి లో ఆపరేషన్ క్యాంపస్ ఫ్రీ జోన్" స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన తుగ్గలి ఎస్సై బాల నరసింహులు





**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి లోని విద్యా సంస్థల పరిసరాలలో పొగాకు ఉత్పత్తులు మరియు మాదకద్రవ్యాల నియంత్రణ కొరకు తలపెట్టిన " ఆపరేషన్ క్యాంపస్ ఫ్రీ జోన్" స్పెషల్ డ్రైవ్ లో భాగంగా గౌరవ కర్నూలు జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు ఈరోజు తుగ్గలి గ్రామంలోని హై స్కూల్ నకు 100 గజాల చుట్టుపక్కల స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా పొగాకు ఉత్పత్తులు అమ్ముతున మూడు కిరాణా షాపుల యజమానులకు జరిమానా విధించడమైనది. ప్రజలకు మరియు స్కూలు విద్యార్థులకు పొగాకు ఉత్పత్తులు మరియు మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాలను తెలియజేయడమైనది. విద్యాసంస్థలకు వంద గజాల పరిసరాలలో పొగాకు ఉత్పత్తులు ఎవరైనా అమ్మిన యెడల వారి పైన చట్టపరంగా చర్యలు తీసుకోబడునని తుగ్గలి ఎస్సై బాల నరసింహులు ,తెలియజేయడమైనది.

## అనంతగిరి గ్రంథాలయం తెరిచేదెప్పుడు

**పాఠకులు చదివేదిఎప్పుడు.**





**అనంతగిరి మండలం జులై 8. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** గ్రంథాలయంఅంటేనే దేవాలయంగా భావించే పాఠకులకు నిరాశేమిగులుతుంది మండల కేంద్రమైన అనంతగిరి గ్రంథాలయం శాఖ కార్యాలయం ఏ రోజుచూసిన నెలలతరబడి తాళాలు వేసి కార్యాలయము మూతబడి ఉంటుంది.గ్రంథాలయం అధికారిఎవరోకూడా స్థానికులకు. పాఠకులకు తెలియకపోవడం ఆశ్చర్యకరం స్థానికంగాఉద్యోగాలుచేస్తున్న వ్యక్తులుప్రజలకు తెలిసి ఉండాలి.అలాంటిది గ్రంథాలయం ఉద్యోగిమాత్రం స్థానికంగా ఏ ఒక్కరి తెలియదుఅనిచెప్పవచ్చు. గ్రంథాలయం తెరిచేదెప్పుడు పాఠకులు చదివేది ఎప్పుడు అని లబోదిబోఅంటున్నారు. వివిధ రకాల పుస్తకాలు రోజువారి దినపత్రికలు చదివేందుకు గ్రంథాలయం కుఎప్పుడు వెళ్లిన కార్యాలయం మూసి ఉంటుందనిఉంటుందని స్థానికులు విలేకరులు తెలిపారు సంబంధించిన శాఖ అధికారులు పత్రికల ద్వారా సమాచారం తెలుసుకొని కార్యాలయం ఎల్లవేళలా పనిచేసేటట్టు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఎస్.పి. వసుధ ప్రియ కు డాక్టరేట్ ప్రదానం



**జూలై 8 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** శ్రీ పద్మావతి మహిళా వర్శిటీ విద్యా విభాగం పరిశోధక విద్యార్థిని ఎస్.పి. వసుధ ప్రియ కు వర్శిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆ విభాగం ఆచార్యులు సునీత బాయ్ మార్గదర్శకత్వం లో "ఇంప్లిమెంటేషన్ ఆఫ్ సి సి ఇ ఇన్ ప్రైమరీ స్కూల్స్ ఆఫ్ వరంగల్ డిస్ట్రిక్ట్ ఇన్ రిలేషన్ టు టీఛర్'స్ అవేర్నెస్, ఆటిట్యూడ్ అండ్ స్ట్రైన్" అనే అంశం పై పరిశోధన సమర్పించినందుకు గాను ఆమెకు డాక్టరేట్ లభించిందని వర్శిటీ డీన్ అఫ్ ఎక్సమినేషన్స్ తెలిపారు.

## కాలుష్య రహిత సమాజానికి మొక్కలు ఎంతగానో దోహదం.



**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కాలుష్య రహిత సమాజానికి మొక్కలు ఎంతగానో దోహదపడతాయని కిర్లంపూడి మండలం ఎంపీపీ తోట రవి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కిర్లంపూడి కొక్కొండ రామ శేషగిరిరావు పంతులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాది హామీ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంపీపీ తోట రవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి కాలుష్య రహిత సమాజానికి తమ వంతు భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తోట గాంధీ, ఎస్ఎంసి చైర్మన్ ఆళ్ల బాబులు మండల తెలుగుదేశ పార్టీ అధ్యక్షులు చదరం చంటిబాబు టిడిపి నాయకులు కుర్ల చినబాబు తూముకుమార్, కాళ్ళ వెంకటేష్, భూపాలపట్నం ప్రసాద్,గుడాల రాంబాబు చదరం శ్రీను, యడ్ల కృష్ణ,ఎంపీడీవో బావిశెట్టి హరికృష్ణ,పాఠశాల హెచ్ఎం రమణకుమారి,ఎంపడిఓ కార్యాలయం సిబ్బంది ఆచారి, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు మేలు చేసేదానికే మమ్మల్ని సీఎం చంద్రబాబు ఇంటింటికి పంపుతున్నారు:





**ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**
**23 వ వార్డులో ఏడవ రోజు పరిపాలనలో తొలి అడుగు**

**గుంతకల్లు జులై 8 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి సుపరిపా లనలో తొలి అడుగు కార్యక్ర మం లో భాగంగా మంగళవారం గుంతకల్లు పట్టణం 23వ వార్డు నందు పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వార్డ్ లోని ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు,చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక పేదల ఇంటికి సంవత్సరానికి 3ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించారు, వయోవృద్ధులకు 3000వేలు ఉన్న పెన్షన్ 4000వేలకు ఒకేసారి పెంచారు,తల్లికి వందనం కింద ఇంట్లో ఎంత మంది చదివే పిల్లలు ఉంటే అంతమందికి డబ్బులు ఇచ్చారుఅని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. వార్డులో ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతూ ఉండగా ఒక మహిళ మాట్లాడుతూ మా ఇంట్లో ఒకరికి పెన్షన్, మా 5 మంది పిల్లలకు తల్లికి వందనం మరియు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందాయని నారా చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశ్యం తోనే వాళ్ళ సమస్య తెలుసుకునేం దుకు ఎమ్మెల్యే లు అందరిని చంద్రబాబు నాయుడు ఇంటింటికి పంపుతున్నారని ప్రజా శ్రేయస్సు కొరకు పని చేసే నాయకుడు మన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి,మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బి ఎస్. కృష్ణారెడ్డి, 23వ వార్డ్ఇన్చార్జి,చెట్లు శ్రీనివాసులు,కె. వి వినోద్ కుమార్,మార్క్ఫెడ్ స్టేట్ డైరెక్టర్ కేసి. హరి,యాదవ ఫెడరేషన్ స్టేట్ డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్,పట్టణ, మండల అధ్యక్షులు గుణశేఖర్,రామన్న చౌదరి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండారు ఆనంద్, గుమ్మనూ రు వెంకటేశులు,సప్లయర్ హనుమంతు,మాజీ కౌన్సిలర్ అంజి,పట్టణ ప్రధాన కార్యదర్శి ఫజుల్లా, జింకల జగన్నాథ్,పెంచలపాడు వెంకటేశులు,నందీశ్వర్, రవికుమార్,అశోక్ కుమార్, కేఎల్ శ్రీనివాసులు, ఆటో ఖాజా తదితరులతో పాటు గుంతకల్లు మండల మరియు పట్టణ కూటమి నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం కుటుంబ సభ్యులు, 23వ వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అధ్యాపకురాలి ఆత్మహత్యా యత్నానికి కారకులైన వనిపెంట బిసి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ని సస్పెండ్ చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి


**బద్వేల్ జూలై 8 (ప్రజా జ్యోతి న్యూస్)** ప్రిన్సిపల్ వేధింపులు భరించలేక ఆత్మహత్యాయత్నం చేసుకొని కడప రిమ్స్ లో చికిత్స పొందుతున్న జ్యోతి అనే బయాలజీ అధ్యాపకురాన్ని మంగళవారం పరామర్శించిన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి, జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి విజయ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కడప జిల్లా వనిపెంటలో ఉన్న బీసీ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ గా పని చేస్తున్న నిర్మల గారి వేధింపులు భరాయించలేక అక్కడే చదువు బోధిస్తున్నటు వంటి జ్యోతి అనే బయాలజీ అధ్యాపకురాలు ఆత్మహత్యా యత్నం చేసుకోవడం జరిగింది. అధ్యాపకురాలు వివరణ మేరకు గత ఎనిమిదేళ్లుగా ఎటువంటి సమస్యలు లేకుండా ఉద్యోగం సక్రమంగా చేసుకుంటున్నా కూడా కులం పేరుతో, తక్కువ స్థాయితో ప్రతిసారి సూటిపోటి మాటలతో మాట్లాడుతూ వేధింపులు చేస్తుందన్నారు. పాఠశాలలో జరిగే ప్రతి విషయాన్ని తానే బయటకు చెప్తున్నానని అన్న అనుమానంతోనే వేధింపులు చేస్తున్నారన్నారు. విద్యార్థుల పైన కూడా కక్ష పూర్వకంగా వేధించే వారిని విద్యార్థులు తల్లిదండ్రులు వచ్చినా కూడా వారి ని గౌరవించకుండా అఘోర పరుస్తూ ప్రవర్తించే వారన్నారు. అధ్యాపకురాలికి మూడు నెలల పాప ఉన్నప్పటికీ కూడా ప్రతి క్రాస్ కి క్రమం తప్పకుండా విద్యను బోధించేవారు అన్నారు. ఇతర అధ్యాపకురాళ్ళని సపోర్టుగా పెట్టుకొని ప్రతి విషయం లో నీకు మెమో ఇస్తాము, నువ్ ఇక్కడి నుంచి వెళ్ళిపో అని తరుచు వేధించే వారని వారన్నారు. ఒక పాఠశాలను క్రమశిక్షణలో పెట్టాల్సినటువంటి ఉన్నత ప్రిన్సిపల్ స్థాయిలో ఇలా వ్యవహరిస్తే రాబోవు రోజుల్లో విద్యార్థులు చదువుకు దూరమై పాఠశాలలను మూసుకోవాల్సి వస్తాయని. కావున ఇప్పటికైనా కూడా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి విచారణ చేపట్టి



కారకులైన ప్రిన్సిపాల్ గారిపై మరియు ఇతర అధ్యాపకులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు ఉదయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మహానేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్. వై.యస్. రాజశేఖర్ రెడ్డి జయంతి ఉత్సవాలు.

**కలసపాడు జూలై 8 ప్రజా జ్యోతి.** మహానేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 76 వ జయంతి ఉత్సవాలు కలసపాడు వైయస్సార్ సర్కిల్ వద్ద వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి కేకును కట్ చేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన అభిమానులు, వైయస్ రాజశేఖర్ రెడ్డిని .జలయజ్ఞ ప్రదాత, పేదల పెన్నిధి ,మహానేత శ్రీ వైయస్ రాజశేఖరరెడ్డి అని ఈ సందర్భంగా ఆ మహనీయుని స్మరించుకుంటూ ఆయనకు నివాళులర్పించారు. అదేవిధంగా కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి స్వీట్లు మరియు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వైఎస్ఆర్సిపి నాయకులు అంకన గురువు రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేదలకు చిన్న సన్నకారు రైతులకు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. అనంతరం మండల కన్వీనర్ సుదర్శన్ మాట్లాడుతూ పేద ధనిక భేదాలు లేకుండా ప్రతి ఒక్కరికి ఆరోగ్యాన్ని అందించాలని సంకల్పంతో అప్పటిలో ఆరోగ్య శ్రీ పథకాన్ని ఏర్పాటు చేసి అందరి హృదయాలలో చోటును సంపాదించుకున్న మహనీయుడని అన్నారు. తదుపరి జిల్లా ఆక్టివేట్ నెంబర్ చిత్త రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మన దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల వారి కోసం గుండె , శ్వాసకోశల వ్యాధులు వచ్చినప్పుడు డబ్బులు లేని స్థితిలో ఉన్న వారిని గుర్తుపెట్టుకుని వారి కోసం ఉచిత గుండె స్టంట్ ఆపరేషన్ చేయాలని, అలాగే మారుమూల ప్రాంతాలలో ఉన్న వారికి వైద్యం అందించడం కోసం 104 ,108 వాహనాలను ఏర్పాటు చేసిన ఘనత రాజశేఖర్ రెడ్డి దే అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వైఎస్ఆర్ సీపీ నాయకులు ఎం.పీ.పీ. నిర్మలనారాయణ , మండల మాజీ ఎంపీపీ,



సర్పంచ్ ,సుధా రామకృష్ణారెడ్డి, బద్వేల్ నియోజకవర్గం కమిటీ సభ్యులు అన్నారెడ్డి, భాస్కర్ రెడ్డి. మధుసూదన్ రెడ్డి ,ఎంపీటీసీ షరీఫ్ , సర్పంచ్ రాంబాబు, మండల వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా కన్వీనర్ గుడిమె అమర్ నాథ్, బిసి సెల్ అధ్యక్షులు సురేష్ బాబు మరియు వైయస్సార్ అభిమానులు, కార్యకర్తలు వైయస్సార్సీపి కుటుంబ సభ్యులందరూ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పశువులపాకలో విద్యా బోధన





విద్యార్థిని విద్యార్థులు ఇక్కట్లు .

**అనంతగిరి మండలం జులై 8. ప్రజా జ్యోతిని న్యూస్. రిపోర్టర్ శంకర్.** ప్రభుత్వాలు మారిన. ప్రజా ప్రతినిధులు మారిన. ప్రభుత్వ అధికారులు మారిన గిరిజన ప్రాంతవిద్యార్థి. విద్యార్థినుల తలరాతలు మారటం లేదు. అల్లూరి సీతారామరాజుజిల్లా. అనంతగిరి మండలం. చిలకలగేడ్డపంచాయితీ దాసరి తోట గ్రామంలో ఉన్న గవర్నమెంట్ ఎలిమెంటరీ పాఠశాలకు పూర్తిస్థాయి పాఠశాల భవనం లేకపోవడం వల్ల ప్రస్తుతం విద్యార్థి.విద్యార్థినులు పశువులపాకలో విద్యనభ్యసించవలసిన దుస్థితి గిరిజన బిడ్డలకు ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. పాఠశాలకు వెళ్లే పిల్లలు సుమారు 30. మంది ఉన్నారని ప్రస్తుతం 20.మంది (పిల్లలు )విద్యార్థిని.విద్యార్థులు పాఠశాలకు వెళ్తున్నారని.వెళ్లిన విద్యార్థిని విద్యార్థులకు పూర్తిస్థాయి పాఠశాల భవన సౌకర్యం ఇతర సౌకర్యాలు లేకపోవడం వల్ల పశువుల పాకలో ఉపాధ్యాయులువిద్యా బోధన చేస్తున్నారని. గ్రామస్తుడు పైడిరాజు తెలిపారు. ఈ సందర్భంగా పైడిరాజు మాట్లాడుతూ విద్యలో ఎన్ని మార్పులు తెచ్చిన. ఎన్నిసంస్కరణ లుతెచ్చిన ఫలితాలు ఉండవని విద్యకు తగ్గట్టు సౌకర్యాలుఉన్నప్పుడే పిల్లలకు విద్యలో జ్ఞానోదయం కలుగుతుందనీ అన్నారు పశువుల పాకలో కూర్చోబెట్టి విద్య బోధన చేయడం వల్ల విద్యార్థులు.విద్యార్థినిలు ఏ ఒక్కరు కూడా పాఠశాలకు వెళ్లేందుకు ఇష్టపడటం లేదని.తల్లిదండ్రులు బలవంతం మీద పిల్లలకు పాఠశాలకు తీసుకెళ్తున్నారనిపైడిరాజు ప్రజా జ్యోతి దినపత్రికకు వివరించారు.విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు పంపిణీ చేసిన ఆర్యవైశ్య సంఘం




**గుంతకల్లు జులై 8 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని పాత గుంతకల్లు నందు గల డాక్టర్ బాబు రాజేందర్ ప్రసాద్ మున్సిపల్ ఉన్నంత పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం కు స్టీల్ ప్లేట్లు కావాలని పాఠశాల వారు ఆర్యవైశ్య సంఘం వారికి తెలియజేయడంతో మంగళవారం పాఠశాల విద్యార్థులకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 600 స్టీల్ ప్లేట్లను పాఠశాలలో విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు అవసరమైన ప్లేట్లను అందించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గోపా జగదీష్,కార్యదర్శి కృపాకర్, కోశాధికారి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ప్రభాకర్, దేవరశెట్టి సుబ్రహ్మణ్యం, స్థానిక నాయకులు లక్ష్మీనారాయణ,రవి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవిబాబు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల సమీపంలోని దుకాణాల్లో తనిఖీలు నిషేధిత పొగాకు ఉత్పత్తులపై కఠిన చర్యలు

జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్



**బాపట్ల జులై 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు మంగళవారం ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమం కింద జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల సమీపంలోని దుకాణాలు, బడ్డీ షాపులపై పోలీస్ శాఖ ముమ్మర తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో ఈగల్ సెల్ సిబ్బంది కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ, విద్యాసంస్థల వద్ద 100 మీటర్ల పరిధిలో సిగరెట్లు, గుట్కా, పాన్ మసాలా, గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయం నిషేధితమని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించే వారి పై (సి ఓ టి పి ఏ) మరియు (ఎన్ డి పి ఎస్)చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తును పరిరక్షించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సామాజిక బాధ్యత కలిగిన ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. నిషేధిత ఉత్పత్తుల నిల్వల సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 1972 కు సమాచారం ఇవ్వాలని, సమాచారం గోప్యంగా ఉంచుతామని ఎస్పీ ఈ సందర్భంగా తెలియజేశారు.

## అద్దంకిలో,మంత్రులు, ఎంపీ, కలెక్టర్ సమక్షంలో ఆర్టీసీ కొత్త బస్సుల ప్రారంభం

పేదల ప్రయాణ సౌకర్యానికి ఆర్టీసీని బలోపేతం చేస్తున్నాం మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**బాపట్ల మే 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పేదల ప్రయాణ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ సేవలను బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర రవాణా, యువజన,క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం అద్దంకి బస్టాండ్లో తిరుపతి, శ్రీశైలం, హైదరాబాద్‌లకు నూతన బస్సు సర్వీసులను మంత్రులు గొట్టిపాటి రవికుమార్, ఎంపీ తేన్నేటి కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, అద్దంకి డిపో నుంచి 28 రూట్లలో 71 బస్సులు నడుస్తున్నాయని, ఇటీవల 20 కొత్త బస్సులు మంజూరైనట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 1470 కొత్త బస్సులు సేవలోకి వచ్చాయని వెల్లడించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామని తెలిపారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, పాత బస్సులను తొలగించి కొత్త బస్సులు అందిస్తున్నామని, అద్దంకి బస్టాండు ఆధునీకరణకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు.ఎంపీ తేన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, అద్దంకి నుండి బెంగళూరు, విశాఖ, హైదరాబాద్‌లకు ప్రత్యక్ష సర్వీసులు అవసరమని, దూరప్రాంత ప్రయాణాల కోసం కొత్త మార్గాలు ఏర్పాటు చేయాలని రవాణా శాఖను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి పందామరెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కొరసవాడ లో ఘనంగా వైయస్సార్ 76 వ జయంతి వేడుకలు..



**పాతపట్నం జూలై 8 ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం మండలం కొరసవాడ గ్రామంలో పాతపట్నం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడ్డు తాతయ్య మాస్టారు ఆధ్వర్యంలో ఎంపిటిసి సభ్యురాలు మడ్డు సుగుణ కుమారి అధ్యక్షతన డాక్టర్ వైయస్సార్ 76వ జయంతిని ఘనంగా నిర్వహించారు ముందుగా మహానేత వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మడ్డు తాతయ్య మాస్టారు మాట్లాడుతూ కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టిన నాయకుడు వైఎస్సార్ అన్నారు. నిరుపేదలకు లక్షలాది ఎకరాల భూముల పంపిణీ, డ్వాక్రా సంఘాలకు పెద్ద ఎత్తున రుణాలు, వృద్ధులు, వితంతువులకు పేదరికమే ప్రాతిపదికగా పింఛన్లు అందించిన ఘనత వైఎస్సన్నారు. సుగుణ కుమారి మాట్లాడుతూ నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించే ఆరోగ్యశ్రీ పథకం, పేద ప్రజలకు అపార్ట్ మెంట్ తరహాలో ఇళ్లు నిర్మించిన ఘనత కూడా రాజశేఖరరెడ్డికే దక్కుతుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుగుణ కుమారి, ఎంపీటీసీ ఉషారాణి, మడ్డు తాతయ్య మాస్టర్, గణపతి మధుబాబు, అమర రమణ, మాధవ పోల్లాయిమరియు మడ్డు గంగాధర్ కొరసవాడ,, కాగువాడ గ్రామ ప్రజలు రాజశేఖర్ రెడ్డి అభిమానులు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com


# డాక్టర్ శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు నిర్వహించిన మురళిరాజు




**కాకినాడ జులై 8 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో మురళిరాజు గారి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 76వ జయంతి వేడుకలు నిర్వహించిన రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి, కేక్ కటింగ్ చేసి,250 మందికి బట్టలు పంపిణీ చేసిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ముదునూరి సీతారామరాజు గారు, వైస్ సర్పంచ్ బొల్లు సీతారామరాజు గారు, ఎంపీటీసీ నానిపల్లి చంటి గారు ,పత్తిపాడు మండలం వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షులు కిల్లాడి బాబ్జి గారు,మాజీ వైస్ సర్పంచ్ జువ్వల సత్యనారాయణ గారు,కోలా తాతబాబు గారు,బొల్లు నాగేశ్వరావు గారు,మాజీ సొసైటీ అధ్యక్షులు బొల్లు రాజబాబు గారు,మచర్ల దాసు గారు, మాచర్ల రాజు గారు, కోన బాబ్జి గారు,జువ్వల దొరబాబు గారు,పోకనాటి వెంకటేశ్వరరావు గారు,పోకనాటి శేషయ్య గారు,దొడ్డిపట్ల కృష్ణ గారు, గుమ్మిడి రామకృష్ణ గారు,3 వార్డ్ నెంబర్ కుప్పిన శ్రీను గారు,14 వార్డ్ నెంబర్ గదుల శివ గారు, గోనగాణి రామకృష్ణ గారు, రాయుడు దొరబాబు గారు,నానిపల్లి రమణ గారు ,కెసరపు శ్రీను గారు,నల్ల వెంకటేష్ గారు, దాడి శీను గారు,దాడి పుత్రయ్య గారు,సిద్ధ అప్పలరాజు గారు ,దొడ్డిపట్ల శివ గారు,జువ్వల ముసలయ్య గారు, రాపా అప్పన్నగారు, కుప్పిన నరసింహమూర్తి గారు, మర్రి సుబ్బారావు గారు ,తుపాటి బాబ్జి గారు,కోలా సూరిబాబు గారు, గుత్తుల వీరరాఘవగారు, అనుసూరి రాంబాబు గారు వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు ,మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు

# వేలంకలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ఘన స్వాగతం పలికిన మండలం తెలుగు యువత అధ్యక్షుడు గండే కాశీ విశ్వనాథ్

**కాకినాడ జులై 8 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో కిర్లంపూడి మండల తెలుగు యువత అధ్యక్షులు గండే కాశి విశ్వనాథ్ ఆధ్వర్యంలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.సుపరిపాలలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రజలకు ఏడాది సుపరిపాలన తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేస్తూ రాష్ట్రంలోనూ,నియోజకవర్గంలోనూ జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ప్రజలతో మాట్లాడారు అందుతున్న సంక్షేమం, జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో ముందుకు తీసుకెళ్లే సత్తా ఒక్క చంద్రబాబుకే సాధ్యమని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు.ఒకేసారి 4 వేల పెన్షన్ పెంచడం,ఉచితంగా గ్యాస్ సిలిండర్లు, ఒకేసారి 67 లక్షల మందికి 13 వేలు తల్లికి వందనం ఇవ్వడం జరిగిందన్నారు .ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు అవుతుందని, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించడం జరుగుతుందన్నారు.గతంలో ఇంటిలో చదువుకున్న వారికి ఒక్కరికే నగదు ఇవ్వడం జరిగిందని కానీ కూటమి ప్రభుత్వంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి తల్లికి వందనం ఇవ్వడం జరిగిందన్నారు.జగ్గంపేట నియోజవర్గలో విద్య,వైద్యం, ఉపాధి,నీటి ప్రాజెక్టులపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగిందని,వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో నియోజవర్గం అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చదరం చంటిబాబు,నాయకులు కుర్ల చినబాబు,తూము కుమార్,కాళ్ల వెంకటేష్,బొదిరెడ్ల సుబ్బారావు,బొడ్డేటి సుమన్, సర్పంచ్ రాయుడు బాబురావు, వేలంక గ్రామ అధ్యక్షుడు ఇంటి చెల్లబాబు, బేతాళ బాబ్జి,గండే రామలక్ష్మణమూర్తి, గండే వివి సత్యనారాయణ, గండే రాయుడు,ఎరికిరెడ్డి బాబ్జి,ఎరికిరెడ్డి రాజబాబు, ఎరికిరెడ్డి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్ల వైసీపీ పాలన కన్నా.. ఏడాది కూటమి ప్రభుత్వం పాలన మిన్న

మార్క్ ఫెడ్ డైరెక్టర్ రామకృష్ణ నాయుడు
పెద్ద పేట గ్రామంలో ‘ సుపరిపాలనపై తొలి అడుగు’ కార్యక్రమం
ఏడాది కూటమి పాలనలో అభివృద్ధిపై ప్రచారం.
. కరపత్రాల పంపిణీ
సంక్షేమ ఫలాల లబ్ధితో కూటమి ప్రభుత్వంపై ప్రజల హర్షం



**ప్రజాజ్యోతి బూర్జ, మే-8 :** ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి కన్న.. ఏడాది కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి మిన్న అని మార్కెడ్ డైరెక్టర్ రామకృష్ణ నాయుడు కూటమి ప్రభుత్వం పాలనను ప్రశంసించారు. వైసీపీ పాలనలో పింఛన్లు పెంపు వెయ్యి రూపాయలు పెంచేందుకు ఐదేళ్ల పాలన పట్టిందని ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఒక్క సంతకంతో పింఛన్లు పెంపు చేసిందని రామకృష్ణ నాయుడు అన్నారు బూర్జమండలం పెద్ద పేట పంచాయతీలో సుపరిపాలనకు తొలి అడుగు ఏడాది పూర్తయిన సందర్భంగా గడపగడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. సూపర్ సిక్స్ పథకాలను 95% పూర్తిచేసి ఇచ్చిన హామీ ను నిలబెట్టుకున్న చంద్రబాబు నాయుడు అట్టడుగు వర్గాలను సంపన్నులుగా చేయాలని ఉద్దేశంతో పి ఫోర్ లక్ష్యమని అన్నారు. త్వరలోనే అన్నదాతలకు అన్నదాత సుఖీభవ బ్యాంకు ఖాతాలో జమ చేస్తారని అన్నారు గత పాలకులు ప్రజా సమస్యలు చెబితే వారిపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులు పెట్టేవారని కానీ కూటమి ప్రభుత్వంలో ఆ ఇబ్బందులన్నీ తొలగిపోయాయని అన్నారు. జగన్ ప్రభుత్వం గుంతలు కూడా పోర్చలేకపోయిందని ముఖ్యమంత్రి చంద్రబాబు గుంతల పోర్చడంతో పాటు కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టారని కితాబిచ్చారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం అంటూ చెబుతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆసుపత్రులలోనే మెరుగైన వైద్యం.

వైద్య అధికారి వినయ్ కుమార్



**బద్వేల్, జూలై 8, (ప్రజా జ్యోతి న్యూస్)** ప్రభుత్వ ఆసుపత్రులలోనే మెరుగైన వైద్యం లభిస్తుందని వైద్యాధికారి వినయ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం బద్వేల్ మండలంలోని కొత్తచెరువు గ్రామం లో మంగళవారం జాతీయ డెంగ్యూ మాసోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి వినయ్ కుమార్ మాట్లాడుతూ లార్వా పై ఇంటింటి సర్వే,లార్వా వలన నష్టాలు, శుభ్రతపై అవగాహన, పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్యం పై సూచనలు, దోమతెరలతోనే దోమలను నివారించుట, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, డ్రైనేజ్ కాలువలను పరిశీలించుట, ట్యాంకులను శుభ్రపరచుట, పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. గవర్నమెంట్ ఆసుపత్రులలో ప్రతి జబ్బులను చూడడం జరుగుతుందన్నారు. వ్యాధి తీవ్రతను బట్టి ప్రభుత్వ పెద్ద ఆసుపత్రులకు పంపించడం జరుగుతుందన్నారు. కాన్పులకు ప్రైవేటు ఆసుపత్రులలో లక్షల రూపాయలు ఖర్చు చేయనవసరం లేదని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా కాన్పులను చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ జనార్ధన్ రావు, సర్పంచ్ అనూష, సిహెచ్ఓ వీణ, ఏఎన్ఎం సునీత, ఆశాలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి :

పార్టీ కన్వీనర్ జగ్జీవన్ రావ్

మొక్కలు నాటే కార్యక్రమం.. ముందుచూపు పాలనకు తార్కాణం

మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశాల మేరకు మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభం

పోడూరు మండలం అప్పన్నచెరువులో మాసివ్ ప్లాంటేషన్ కార్యక్రమం



**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్, జులై -8 :** కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అప్పన్న చెరువు టిడిపి కన్వీనర్ గుమ్మాపు జగ్జీవన్ రావ్ అన్నారు. రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశాల మేరకు మంగళవారం మాసివ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా కూటమి నాయకుల ఆధ్వర్యంలో మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గుమ్మాపు జగ్జీవన్ రావ్, పార్టీ సెక్రటరీ తోట అనిల్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంచి విజన్ ఉన్న ప్రజా పాలకుడు అన్నారు. మొక్కలు నాటే కార్యక్రమం ముందు చూపుతో భావితరాలకు మేలు జరిగేందుకు మంచి తార్కాణం అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎన్.ఎన్ మూర్తి, యాలంగి నరసింహారావు, చల్లపూడి జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రౌతులపూడి పోలీస్ స్టేషన్ స్థల సేకరణనకు కలెక్టర్ సానుకూల స్పందన



**కాకినాడ జులై 8 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** కాకినాడ జిల్లా కలెక్టర్ సగిలి షణ్ముహన్ కు ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సూర్య అప్పారావు రౌతులపూడిలో పోలీస్ స్టేషన్ నిర్మాణం కొరకు స్థలం కేటాయింపు పై వివరించారు. రౌతులపూడి మండలంలో పోలీస్ స్టేషన్ నిర్మాణం కొరకు స్థలం కేటాయింపు పై గతములో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. స్థలం గుర్తించి పోలీస్ స్టేషన్ కు కేటాయించే ప్రక్రియ చేపట్టాలని ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాసరావుకు సూచించారు.

## పి4 కార్యక్రమంలో భాగంగా ప్రత్తిపాడులో జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పర్యటన




**ప్రత్తిపాడు,కాకినాడ జిల్లా** ప్రత్తిపాడు పంచాయతీ ఇందిరా కాలనీలో జిల్లా కలెక్టర్ షగిలి షన్మోహన్ పర్యటించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పీ 4 పథకం ద్వారా గుర్తించిన కుటుంబాన్ని కలెక్టర్ కలిశారు వారి జీవన విధానం స్థితిగతులపై ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను ఆదుకుని పేదరికాన్ని నిర్మూలించడమే లక్ష్యంగా పీ-4 కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.కాకినాడ జిల్లాలో కలెక్టర్ దగ్గర నుంచి పంచాయతీ కార్యదర్శుల వరకు వారి స్థాయి విధంగా కుటుంబాలను దత్తత తీసుకోవడం జరుగుతుందని అన్నారు.జిల్లా వ్యాప్తంగా సుమారు లక్ష కుటుంబాలు బంగారు కుటుంబాలుగా పరిగణించాల్సి ఉందని, ముందుగా జిల్లాలో కొన్ని కుటుంబాలను బంగారు కుటుంబాలుగా భావించి వారికి అధికారులు భరోసా ఇస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు.వచ్చే ఆగస్టు 15 కి బంగారు కుటుంబాలుగా పరిగణించిన వారికి చేయూతనందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఏ శ్రీనివాసరావు,ఎండిఓ ఎంవిఆర్ కుమార్ బాబు, తహసీల్దార్ సూర్యప్రభ, డిప్యూటీ ఎంపిడిఓ కాశీ విశ్వనాథ్,పంచాయతీ కార్యదర్శి జ్యోతుల పద్మరాజు, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com